ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 28, జనవరి 2025 | 16 పేజీలు





2వ పేజీలో...

## ఏసిబి వలలో చిక్కిన అవినీతి చేప

**రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికిన మున్సిపల్ అధికారి**

సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవార్త

లంచగొండితనాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం పకడ్బందీగా ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ లంచావతారాల తీరు రోజురోజుకీ మితిమీరుతుంది. తాజాగా మున్సిపాలిటీలో 23వ వార్డు అధికారిగా పనిచేస్తున్న ఎన్ వినోద్ లంచానికి కక్కుర్తి పడి సోమవారం ఏసీబీ అధికారులు వలలో రెడ్ హ్యాండెడ్‌గా



# రైతుల ఖాతాల్లోకి.. భరోసా సొమ్ము

**20 ,802 మంది రైతుల ఖాతాల్లో 28.42 కోట్లు జమ**

**మోడల్ విలేజ్ రైతులకే భరోసా సొమ్ము వచ్చిందా...!**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు సోమవారం జమ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్లే జనవరి 26 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించి 26న ఆదివారం కావడంతో 27వ తేదీ సోమవారం రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు వేశారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 20 వేల 803 మంది రైతుల ఖాతాల్లో 28.42 కోట్ల రూపాయలు ప్రభుత్వం జమ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 20వేల 850 కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో వివేయగా ఖమ్మం జిల్లాలో 28.42 కోట్లు అన్నదాతల ఖాతాల్లో జమయ్యాయి.

2వ పేజీలో...

జిల్లావ్యాప్తంగా అర్హులైన రైతులు అందరికీ రైతు భరోసా డబ్బులు వారి ఖాతాల్లో జామవుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య తెలిపారు. అయితే సోమవారం రోజు మొత్తం రైతుల ఖాతాల్లో సొమ్ము ఉద్యమ కాలేదని మరికొంతమంది రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నట్లు రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన రైతు భరోసా నూతన విధానం ప్రకారం సాగుకు యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వేయడం లేదు. జిల్లాలో 5400 ఎకరాలు సాగులో లేని భూములు ఉన్నట్లు ఇదివరకే అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం కింద జిల్లాలో 3 లక్షల 50 వేల మంది రైతులకు డబ్బు వారి ఖాతాల్లో



16 లో..

## అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

**రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి**

**ఖమ్మం లోని 15వ డివిజన్ లో రూ॥.45 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాత వార్త

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, తుమ్మల ఖమ్మం నగరంలోని అల్లిపురం 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్ అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. జుజు పాలెం రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి అన్నారు. ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చఅర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**

**ఫిబ్రవరి 10న మాత్రలు వేయించాలి**

**ఫిబ్రవరి 10న మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17న మాత్రలు వేయాలి**

**19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు వేయించాలి**



9 లో..

## కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవు
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు



3 లో..

6వ పేజీలో...



## మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే...

- 'విద్యార్థులు-ఉన్నత భవిష్యత్తు' అనే అంశంపై సెమినార్
- పాల్గొన్న రిటైర్డ్ ఐపిఎస్ అధికారి విద్యాసాగర్, సింగరేణి సీఎండీ బలరాం

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

*కొత్తగూడెం, జనవరి 27 - (ప్రభాతవార్త):*

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 10,173 మంది, రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65



కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని, కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,లేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరరావులకు డాక్టరేట్

*కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):*

బహుముఖ ప్రజ్ఞాశాలి,నేపథ్య గాయకులు, కవి,రచయిత, సమాజ చైతన్యం కొరకు పాటుపడుతూ 4వేలకు పైగా పాటలు రచించిన సేవకుడు భట్టు వెంకన్నకు సమాజ సేవలో విశేషమైన కృషి చేసిన భట్టు నాగేశ్వరరావులకు 76వ,గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని త్యాగరాయగాన సభలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ పట్టాలను వెంకన్నకు కళ రంగంలో భట్టు నాగేశ్వరరావుకు సోషల్ సర్వీసెస్ కేటగిరిలో సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ డా॥ పీవీపీ అంజనీకుమారి



మా మూవీ అసోసియేషన్ ప్రతినిధుల చేతిలో మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిల్మా నాయక్ మాట్లాడుతూ... హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివే గిరిజన బాలబాలికలకు గత 12సంవత్సరాల నుండి హాస్టల్ లేక విలువైన ఉచిత సీట్లను విడిచి వెళ్ళుచున్న సందర్భాన్ని గుర్తించి తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ నిర్మించాలని హైకోర్టు ద్వారా తీర్పు పొంది భారత దేశ ఎస్సీ, ఎస్టీ, కమిషన్ న్యూఢిల్లీ వరకు పోరాటం చేస్తున్న గొప్ప సేవకులు ఈవిఎన్ బ్రదర్స్ అని వారి సేవలను పలువురు పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమ ంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపల్ డా॥ సిల్మానాయక్, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఇండియన్ ఐకాన్ సేవ రత్న వనమాలి అవార్డ్స్ గ్రహీత డా॥ టి.సురేం దర్, డా॥ చింతల శ్రీశైలం తదితరులు పాల్గొని డాక్టరేట్ పొందిన ఏవిఎన్ బ్రదర్స్‌లకు అభినం దనలు,శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఏవిఎన్ బ్రదర్స్ కు డాక్టరేట్ రావడం పట్ల వారి స్వగ్రామం కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామస్తులు సోమవారం ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి సేవలను ప్రశంసించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి...

*కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,కొండాయిగూడెం సొసైటీ ఛైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్‌సింగ్, గుగులోత్ గబ్రునాయక్‌లు కోరారు. కామేపల్లి రైతు వేదికలో సోమవారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం





ఆడబిడ్డలు, నిరుపేదల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అర్హులైన వారందరికీ 4 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేసి వారి జీవితాలలో వెలుగులు నింపుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సక్రు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు భట్టు నాను, గుగులోత్ గోపినాయక్, బోడ రాజేష్, భూక్యా సీతారాములు, అజ్మీర అర్జున్, బానోత్ నర్సింహనాయక్, శీలం పుల్లయ్య, ఇమ్మడి రామనాథం, సిరిపురపు రవి, కనకపుడి వీరస్వామి, మాలోత్ ప్రేమ్‌కుమార్, ముక్తి సాంబశివరావు, గండు సాగర్, నల్లమోతు వెంకటనర్సయ్య, దొడ్డా వేణు, గుండ్ల రమేష్, మధ్యాహ్నపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఖాతాలో భరోసా సొమ్ము...

**(మొదటి పేజీ తరువాయి..)**

వేసినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన మార్పుల అనంతరం జిల్లాలో నికరంగా రైతు భరోసా అర్హత కలిగిన రైతుల సంఖ్య పూర్తి స్థాయిలో నిర్ధారించాల్సి ఉంది. అయితే రైతు భరోసా కూడా నిరంతర ప్రక్రియ అయినందున తమకు అర్హత ఉండి కూడా భరోసా సొమ్ము రాని రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. కాగా విపక్షాలు మాత్రం రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని రాని వారందరినీ గుర్తించి వారికి రైతు భరోసా సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏసిబి వలలో చిక్కిన అవినీతి చేప

**(మొదటి పేజీ తరువాయి..)**

పట్టుబడ్డాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు విషయంలో 2500వేల రూపాయలు లంచం ఓ ఒంటరి మహిళను డిమాండ్ చేయటంతో బాధితురాలు ఏసీబీ ని ఆశ్రయించటంతో సోమవారం పట్టణంలోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పి రమేష్ బృందం వినోద్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. మున్సిపాలిటీలోని 23వ వార్డు ఆఫీసరుగా పనిచేస్తున్న ఎన్ వినోద్ గతంలో మండలంలో లోని బేతుపల్లి గ్రామ రెవిన్యూ సహాయకుడి( వీఆర్ఏ) గా పనిచేసేవాడు. గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ, ల వ్యవస్థను రద్దు చేయడంతో వీరందరినీ వివిధ ప్రభుత్వ శాఖలకు నియమించడం జరిగింది. వినోద్ నుఅరెస్టు చేసి ఏసీబీ అధికారులు వెంట తీసుకెళ్లారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి



*వైరా, జనవరి27,(ప్రభాతవార్త):*

ఫిబ్రవరి4,5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ వైరా ప్రభుత్వ జూనియర్ కాలేజి నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్‌రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏ మాత్రం కృషి సారించడం లేదని అన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు శ్రీకాంత్, వైరా నాయకులు స్పందన, అనూష, అలేఖ్య, నవీన్, ప్రసాద్, యశ్వంత్, పృధ్వి, అనిల్, రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావును అభినందించిన ఎంపిడివో కార్యాలయ సిబ్బంది



*వైరా, జనవరి27,(ప్రభాతవార్త):*

వైరా మండల పరిషత్ కార్యాలయం నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా గత కొన్ని సంవత్సరాల నుండి ఈలప్రోలు శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పనితీరు ప్రశంసా పత్రాన్ని ఈలప్రోలు శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్అధికారిని సరస్వతి ఎంపివో జ్యోత్స్న,సహచర కంప్యూటర్ ఆపరేటర్లు కట్ల రజిని, ప్రభాకర్‌తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు ఈలప్రోలు శ్రీనివాసరావును సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# జగ్గయ్యను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం వం డి తా వ్ర రం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగ్గయ్యను డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్ సోమవారం పరామర్శించారు. జగ్గయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న యాదవ్ వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని మనోధైర్యం కల్పించి కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నర్సింహా నాయక్, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, గుగులోతు రవి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక పాత్ర పోషించేలా ప్రణాళికాబద్ధమైన కృషికి శ్రీకారం చుడతాం





**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:**
జిల్లాలో సీపీఎం నిర్మాణాత్మక పాత్ర పోషించేలా ప్రణాళిక బద్ధమైన కృషికి శ్రీకారం చుడతామని, రాష్ట్ర ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించేలా ఉద్యమాలకు శ్రీకారం అనిసీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజా సాయలపై నిర్మాణాత్మక పాత్ర పోషించే లా ప్రణాళిక బద్ధమైన పనిని చేస్తామని తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలో చర్చల సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి చెప్పారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు జరుగుతున్నాయి. రాష్ట్ర మహాసభల సందర్భంగా కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధులు విస్తృతమైన చర్చలు జరిపారు. మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జరిగిన కృషి, అనుభవాలను, జరగబోయే పోరాటాలు వివరాలు తో కూడిన రిపోర్టు నీ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు లు ప్రవేశపెట్టారు. ఈ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎ.జె. రమేష్ మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు 36 మంది ప్రతినిదులు పాల్గొన్నారు. ఈ మహాసభలకు సీపీఎం అగ్ర నేతలు పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్, విజయరాఘవన్, బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, హేమలత ,అరుణ్ కుమార్, మమత తదితరులు హాజరయ్యారని, రాష్ట్ర నాయకులు ,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారని మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు.

# మైలారంలోని రాగి గనులను పునరుద్ధరించాలి



**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:**
మైలారంలోని రాగి గనులను పునరుద్దరించడంతో పాటు ఆదివాసి, గిరిజనులకు ఉపాధి కల్పించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ వినతి పత్రాన్ని అందించారు. సోమవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి నివాసంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... మైలారంలో గత 40 సంవత్సరాల క్రితం రాగి గనులు ఉండేవని తెలిపారు. వాటిని మూసివేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి లేకుండా పోయిందని తెలిపారు. తిరిగి రాగి గనులను పునరుద్ధరణ చేయించి, ఈ ప్రాంత ఆదివాసి, గిరిజన ఇతర, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని కోరారు.. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వాటిని మునగడలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆ ప్రాంత యువతకు ఉపాధి లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షుడు. శంభు. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్. హతిరామ్ నాయక్. బాలాజీ నాయక్. శ్రీనివాస్ నాయక్. రామచందర్ తదితరులు పాల్గొన్నారు

# నిఖితను అభినందించిన ఏరియా జీఎం



**రుద్రంపూర్, జనవరి 27 - ప్రభాతవార్త:**
నేషనల్ లెవెల్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు గెలుపొందను టీం సభ్యురాలు, రుద్రంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని గుగులోత్ నిఖితను ఏరియా జీఎం శాలెంరాజు సోమవారం ప్రత్యేకంగా సన్మానించారు. జీఎం తన కార్యాలయంలో అండర్ 17 నేషనల్ లెవెల్ సాఫ్ట్ బాల్ క్రీడలో గెలుపొందిన టీం సభ్యురాలైన జి.నిఖిత జడ్పీహెచ్ఎస్ రుద్రంపూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ క్రీడలలో ఆసక్తితో గత ఏడాది డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిజామాబాదులో జరిగిన ఎస్ జి ఎఫ్ 68వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ వాల్ క్రీడలలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించారు. 28వ ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలో కూడా పాల్గొని ఒడిస్సా పై ఐదు-మూడు తేడాతో తెలంగాణ జట్టు గెలవడం జరిగిందని, జట్టులో సభ్యురాలుగా జి.నిఖిత ఉండడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఏం (ఫైనాన్స్) కే హన సుమలత, డిజిఎం(పర్సనల్) బి శివ కేశవరావు, జిఎం ఆఫీస్ ఐ ఎన్ టి సి ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, , కే నాగమోహన్, కమల్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, అజ్మీర మహేష్, రవికుమార్, ఉమర్, ప్రసాద్ ,పాఠశాల హెడ్మాస్టర్ బాలాజీ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు లక్ష్మీ, రాధ, రజియా సుల్తానా, కృష్ణవేణి, కవిత, వెంకటేశ్వర్లు, పుర ప్రముఖులు అభినందన తెలియజేస్తూపాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు



**కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:**
కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు హెచ్చరించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అవమూల్య వైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై



సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు , సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



**కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:**
తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ ఏరియా యూనియన్ ఆఫీస్, రామవరం టీబీజీకేఎస్ఆఫీస్ నందు, పీవీ కె, జి కె ఓ సి లలో టీబీజీకేఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీబీజీకేఎస్‌చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరబద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, విజయ్ కుమార్, రాజ్ కుమార్, కార్పొరేట్ బ్రాంచి సెక్రటరీ శివకుమార్, సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్, సివిల్ డిపార్ట్ మెంట్ పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, పిట్ సెక్రటరీ కుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అమరేందర్, అహరోన్, తిరుపతి, రమేష్, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి



**కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:**
జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల పోడు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్లు ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామపంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... మూడు గ్రామపంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయడంద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.

# కలెక్టర్, ఎస్పీలతో కలిసి గణతంత్ర వేడుకల్లో కొత్వాల



**పాల్వంచ టౌన్, జనవరి 27 - ప్రభాతవార్త:**
కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్, ఎస్పీలతో కలిసి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. 76 వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఆదివారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పాత్రల పంపిణీలో కొత్వాల పాల్గొన్నారు. వివిధ శాఖలు ప్రదర్శించిన స్టాల్స్‌ను తిలకించారు.




# ఐటిడిఎపిఓ బి.రాహుల్ సేవలు బేష్

**ఉద్యోగులకు ఉపశమనం కల్పించేలా ఏర్పాట్లు అభినందనీయం**

**పండుగ వాతావరణంలో ఎట్ హోం కార్యక్రమం**

**గవర్నర్ చేతుల మీదుగా పిఓ అవార్డు తీసుకోవడం హర్షణీయం**

**భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం ప్రభాతవార్త :*

ప్రతిరోజు కార్యాలయంలోని విధి నిర్వహణలోబాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించలేక సతమతమవుతున్న ఉద్యోగులకు ప్రత్యేక సందర్భాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి ఒకే కుటుంబ సభ్యుల సంతోషంగా గడపడం కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్ అన్నారు. ఆదివారం నాడు రాత్రి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో ఐటీడీఏ పీవో బి. రాహుల్ దంపతులు నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమానికి భద్రాచలం ఏఎస్పీ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఐటీడీఏ ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు, చిన్నారుల ఆటపాటలతో పిఓ క్యాంప్ ఆఫీస్ లో పండుగ



వాతావరణంల ఉండడంతో సరదాగా ఉద్యోగులతో కలిసి తగ్గాప్ వార్ ఆటలు ఆడిన తర్వాత చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పిఓగా బాధ్యతలు చేపట్టి ఆరు నెలల కాలంలోనే గిరిజన కుటుంబాల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన పిల్లల విద్యలోనే కాదు గిరిజనుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయడం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఇటువంటి అధికారి రావడం ఎంతో పుణ్యం చేసుకున్నారని, ఆదివాసి భాషను కూడా నేర్చుకున్న మొట్టమొదటి వ్యక్తి ఐటీడీఏ పిఓ బి. రాహుల్ అని, అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యములోకి తేవడానికి అలాగే ఆర్గానిక్ ఫుడ్ కూడా అందుబాటులో తీసుకువచ్చిన ఘనత పిఓకే దక్కుతుందని, గిరిజన స్వయం ఉపాధి పెంపొందించుకొని జీవించడానికి రకరకాల చిన్న తరహా పరిశ్రమలు అందుబాటులోకి తీసుకువచ్చి వారి జీవనభృతికి సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మంచిర్యాలలో స్థానిక సంస్థల జేసీగా పనిచేసిన సమయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి కాన్స్టెన్సీకి రిటర్నింగ్ ఆఫీసర్ గా చేసిన సేవలకు తెలంగాణ గవర్నర్ చేతులు మీదుగా పురస్కారం తీసుకోవడం ఆయన పనితనానికి అద్దం పడుతుందని ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తున్నట్లు అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను తన సతీమణితో సందర్శించి పర్యాటకులకు ఆకర్షించే విధంగా మ్యూజియంను సిద్ధం చేస్తున్న అధికారులను అభినందిస్తూ, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అందరికీ తెలిసేలా మరియు ప్రాచుర్యంలోకి తెచ్చే విధంగా ఉద్యోగస్తులు అందరూ పాలుపంచుకోవడం గిరిజన అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఎటు హోం సందర్భంగా ఉద్దీపకం వర్క్ బుక్ రచించిన ఉపాధ్యాయులకు మరియు క్యాంప్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందికి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంస పత్రాలు మెమొంటోల్లు అందించి సత్కరించారు. అంతకుముందు గవర్నర్ చేత పురస్కారం పొందిన పిఓకు ఐటీడీఏ అధికారులు మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివా నాయక్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఆర్ సి ఓ నాగార్జున రావు, ఎస్ ఓ భాస్కర్, ఏసిఎంఓ రమణయ్య, హెచ్ ఎన్ టిసి ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, ఏడిఎంహెచ్ఓ చైతన్య, జేడీఎం హరికృష్ణ, ఐ టి డి ఏ కార్యాలయంలోని వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న ఏపీఎం నాగార్జున

*బూర్గంపహాడ్ ,జనవరి 26,,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలంలో ఐకెపి ఎపిఎం గా విధులు నిర్వహిస్తున్న నాగార్జున రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ల చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఐకెపి సీసీలు, ఐకెపి మహిళా సమాఖ్య సభ్యులు, వివోఏలు, డ్వాక్రా మహిళలు మండల ప్రజలు అభినందించారు.

## చేయూత ట్రస్టు సేవలు అభినందనీయం

*బూర్గంపహాడ్, జనవరి27, ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేస్తే భగవంతుడికి సహాయం చేసినట్లేనని తాసిల్దార్ ముజాహిద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామం రైతు వేదికలో చేయూత ట్రస్ట్ ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ట్రస్ట్ ఐడీ కార్డ్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి వ్యక్తి స్వార్థంతో జీవిస్తున్నారని అలాంటి సమాజంలో ఎవరి జీవితం వారిదేనని బిజీ బిజీగా ఉండే సమయంలో కూడా నిరుపేదలను ఆదుకోవాలని సంకల్పంతో చేయూత ట్రస్ట్ పనిచేస్తోందని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నేటి సమాజానికి సేవ అనే పదానికి చేయూత అనే పేరు కీర్తించేలా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవాని, వ్యవసాయక అధికారి వైష్ణవి, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీ నారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి నర్సి రెడ్డి, గౌరవ అధ్యక్షులు కైపు చిన్ననాగిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామం వద్ద మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు థామస్ ఆల్వా ఎడిషన్ వెలుతురును కనుగొన్న రోజును ఎలక్ట్రీషియన్ డే గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా సీతానగరం గ్రామంలో థామస్ ఆల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎలక్ట్రీషియన్ జెండాను ఆవిష్కరించి పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో తోటి ఎలక్ట్రిషన్ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సంఘ బలోపేతానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు మాజీ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ముక్కెర పృథ్వీ గౌరారపుసాంబ అబ్రహం చుక్కనాగేశ్వరరావు ముత్యాలశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## చెల్లని చెక్కు కేసులో మహిళకు జైలు శిక్ష

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

చల్లని చెక్కు కేసులో ఒక మహిళకు భద్రాచలం జ్యూడిషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఆరు నెలల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని జగదీష్ కాలనీకు చెందిన షేక్ నజీమ్ మునిసా బేగం వద్దనుండి భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాక మండలంలోని మేడువై కు చెందిన తన్నీరు లక్ష్మి సొంత ఖర్చుల నిమిత్తం చెక్కును హామీగా ఉంచి డబ్బు తీసుకోవడం జరిగింది. నిర్ణీత గడువులో డబ్బు చెల్లించకపోగా సదరు మజీమున్నస బేగం చెక్కును బ్యాంకులో వేయగా అది చల్లని చిక్కుగా బ్యాంక్ వారు పరిగణించారు. తదుపరి బాధితురాలు లాయర్ పాపినేని రామంస ద్వారా కోర్టు నందు చెక్కు కేసు వేయగా సీసీ నెంబర్ 271 /2017 గా కేసు నమోదు అయింది. ఆ కేసు తీర్పు సోమవారం న్యాయమూర్తి వి. శివ నాయక్ వెలువరించారు. తన్నీరు లక్ష్మికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 3 లక్షల నష్టపరిహారం విధించారు. ఈ నష్టపరిహారాన్ని కోర్టు ఇచ్చిన గడువులోగా కట్టలేని ఎడల మరొక ఆరు నెలలు శిక్షగా పరిగణించబడుతుందని తీర్పు ఇచ్చారు.

## ఐటిడిఏ పిఓ కు ఆదివాసీల ప్రశంస

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త** :భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించి ఉన్న ఆదివాసి మ్యూజియంలో సరికొత్తగా ఆదివాసీల జీవనశైలి ప్రతిబ్నిభించేలా ఆదివాసి గృహాలు నిర్మించి, వారు నిత్యం తీసుకునే ఆహారాల ప్రదర్శన కోసం స్టాల్స్, పార్క్ ను ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి మ్యూజియాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతూ, ఆదివాసిలు నివసించే గృహాలను నిర్మించి ఆదివాసి వంటకాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ప్రాజెక్ట్ అధికారిని కలిసి ఆదివాసీల ఆచార వ్యవహారాలకి సంబంధించి చర్చించి మ్యూజియంలో మార్పులు చేర్పులపై పలు సూచనలు చేశారు. భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షులు పూన్నే కృష్ణ దొర, ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ,కొండ రెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర నాయకులు కొంద్రు వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్టియుకు ఒక అవకాశం ఇవ్వండి

**బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్**

*సారపాక ప్రభాతవార్త :*



ఐటీసీ పిఎస్పీడీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఆర్ టి యు తరపున పోటీ చేస్తున్న కార్మిక నాయకుడు స్థానికొమ్ము శంకర్ రెడ్డి బాణం గుర్తుపై కార్మికులంతా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు. సోమవారం సారపాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక నాయకుడు సానికొమ్ము శంకర్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి వెంకటరమణారెడ్డి, బి ఆర్ టి యు ప్రెసిడెంట్ సానికొమ్మి శంకర్ రెడ్డి, భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు కోలారాజు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కు సన్మానం

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి ని కళాశాల సిబ్బంది విద్యార్థులు సోమవారం సన్మానించారు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవార్డు కళాశాలకు వచ్చినట్లుగా భావిస్తానని వచ్చే ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరచి కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరచరిత్ర కలిగిన వారికి ప్రోటోకాల్ పదవులా : మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అలాంటి వారితో జిల్లాస్థాయి అధికారులు పర్యటించడం ఏంటి ప్రజా పాలన పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ గుండాయిజం చేస్తుంది**





చంద్రుగొండ ప్రభాతవార్త

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో గుండాయిజం చేస్తూ బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారని. ఇది ముమ్మాటికి హేయమైన చర్య అని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బెండలపాడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు. వాటిని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై, గుండాలతో దాడులు చేయించడమే కాకుండా, తిరిగి తప్పుడు కేసులు సైతం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శ్వాసతం కాదని దానిని ఈ కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. దాడులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై తిరిగి దాడులు చేయటం పెద్ద పని కాదని. కానీ ఆ సంస్కృతి మాకు గానీ మా పార్టీకి గానీ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఇలాంటి దాడులకు ఎప్పుడు పూనుకోలేదని ఇక ముందు కూడా జరగకుండా తమకు దిశా నిర్దేశాలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ సంస్కృతి ఎక్కడ కనబడటం లేదన్నారు. అలాగే ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వాళ్ళు గతంలో నేరచరిత్ర కలిగి ఉన్నారని వారు జైళ్లలో కూడా ఉండి వచ్చారని. అలాంటివారికి జిల్లా దిశా కమిటీ సభ్యులుగా చేర్చడమే కాకుండా అతనితో అధికారులు చట్టా పట్టాలు వేసుకొని తిరుగుతూ సభ్య సమాజానికి అధికారులు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తన తప్పిదాలను తన అసమర్థత పాలలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి నేర చరిత్ర కలిగిన వారికి పదవులు ఇచ్చి గ్రామాల్లో దాడులు చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా రని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు మానుకోకుంటే తిరిగి అదే రీతిలో సమాధానం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఈ మండలంలో నాబార్డ్ ద్వారా వచ్చిన నిధులు అవకతవకలు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని దీనిని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కమిటీని వేసి విచారణ చేపట్టాలని అలాగే బిఆర్ఎస్ నాయకులు పై దాడి చేసిన వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మంలో చికిత్స పొందుతున్న మేడ మోహన్ రావు, పోడియం రవిని, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి హాస్పటల్ కి వెళ్లి పరామర్శిస్తామన్నారు పార్టీ తరఫున అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయ ణభూపతి రమేష్ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, నరుకుల్ల వాసు, ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామరాజు, కేలోతు శ్రీనివాస్ నాయక్,బడిగల శ్రావణ్, పోశం హనుమంతురావు, గుగులోత్ రమేష్, ఉగ్గం శ్రీను, కాకా లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో ఘర్షణ జరగలేదు

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని బిఆర్ఎస్ కుట్ర

**టిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం**

చంద్రుగొండ ప్రభాతవార్త



ఆదివారం మండలములోనే బెండల పాడు గ్రామంలో జరిగిన ఘటన పార్టీకులకు విదుతమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం 600 గ్రామాలలో ఏక కాలంలో సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న దానిలో భాగంగా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ నుండి స్థానిక మండల స్థాయి అధికారులు అందరూ కలిసి అదే గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో వాటిని ప్రారంభించినారు ఆ కార్యక్రమం అయిన తరువాత సాయంత్రం సమయంలో టిఆర్ఎస్ నాయకులు. పంచాయితీ కార్యాలయంలో ఉన్న ఎంపీడీవో వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలపై చర్చిస్తున్న క్రమంలో అటుగా వెళుతున్న కాంగ్రెస్ నాయకులు కొందరు అక్కడికి చేరుకొని అధికారుల తో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకుడుతో వాగివాదం దిగడంతో అక్కడ ఘర్షణ వాతావర ణక్రమంలో ఇరు వర్గాల తోపులాటలో ఆపే అందుకు మధ్యలో వచ్చిన మరో వ్యక్తి కింద పడి తలకు గాయం అవడం జరగడం వాస్తవం అంతేతప్ప టిఆర్ఎస్ నాయకులు పై కాంగ్రెస్ నాయకులు ఎవరు దాడులు చేయలేదు దాడులు చెయ్యకపోయినా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలోనే భాగమే ఆదివారం గ్రామంలో జరిగిన ఘటన ఒక చోట జరిగిన ఘటనను గ్రామంలో గ్రామ సభలో జరిగినట్లు టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తవము వాటిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ టిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తవము అని తెలియడానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేసిన ఆరోపణలకి బాధితుడు లైవ్ లో చెప్పిన మాటలకు ఎక్కడ పొంతన లేదు ఎవరైతే దెబ్బలు తిన్నాను అనే ఆయనే ప్రభుత్వ కార్యక్రమం అయిపోయిన తర్వాత సాయంత్రం పంచాయతీ కార్యాలయం కి వెళ్తే అక్కడ ఘర్షణ జరిగిందంటూ తానే స్వయంగా చెప్తుంటే జిల్లా అధ్యక్షుడు ఏమో గ్రామ సభల్లో సంక్షేమ పథకాలపై అడిగినందుకు టిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం అంటూ ప్రెస్ నోటు విడుదల చేయడం విచారకరం అంటూ ఇలాంటి ఆరోపణలు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ముందుగా టిఆర్ఎస్ పెద్ద నాయకులు అనేవారు ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదంటూ హెచ్చరించినారు ఘర్షణ లో ఒక వ్యక్తికి తలకి గాయం కావడం బాధ కరం కానీ అదే గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు ఇచ్చామన్నారు ఇంకా చెప్పాలంటే టిఆర్ఎస్ పార్టీ వాళ్లకే ఎక్కువ ఇవ్వడం జరిగిందన్నారు కావాలంటే అదే గ్రామంలోనికి వెళ్లి అడిగితే అన్ని వాస్తవాలు బయటికి వస్తాయి ఒక్క బెండలపాడు లోనే ఇందిరమ్మ ఇండ్లు 242 ఇందిరమ్మ భరోసా 55 కొత్త రేషన్ కార్డులు 144 రైతు భరోసా 678 మందికి పథకాలు అందజేయగా ఇందులో ఎక్కువ శాతం టిఆర్ఎస్ శ్రేణులకే సంక్షేమ పథకాలు అందించడం జరిగింది ఇంతగా ఈ గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు సూసి ఓర్వలేక కావాలని ప్రభుత్వంపై బురద జల్లే పనులు చేస్తున్నారు తప్ప వారు ఆరోపణలలో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు ఈ కార్యక్రమంలోనే ఆ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ నాయక్ . మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు ధార గోవిందరెడ్డి నల్లమోతు రమ ఉపతల ఏడుకొండలు రసూల్ సారేపల్లి శేఖర్ తుమ్మలపల్లి సురేష్ గాదె శివప్రసాద్ ఫజల్ బక్స్ బోర్ర సురేష్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను తెలుసుకున్న రజాక్

రుద్రంపూర్, జనవరి 27 - ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ నాయకులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆర్సిఎస్పి ఫిట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఆర్సీ హెచ్పీ కార్మికుల్ని కలిశారు, ఆర్ సి ఎస్ సి కార్మికులు వారి సమస్యలను వివరించడం జరిగింది, సమస్యలన్నిటిని సాదరంగా



వింటూ హెచ్ ఓ డి కరివముల్లా దృష్టి కి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఐ ఎన్ టి యు సి నాయ కులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందజేత.. భద్రాద్రి జిల్లా లో ముగ్గురు సెలెక్ట్ .





చంద్రుగొండ, ప్రభాతవార్త .

తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇన్నోష్వన్ కార్యక్రమం లో భాగంగా ఈ ఏడాది ఆగష్టు లో వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ ప్రాజెక్టులను ఆన్లైన్లో ప్రదర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 48 మంది ఎంపికయ్యారు. వీరులో ముగ్గురు భద్రాద్రి జిల్లా నుంచి ఎంపిక కావడం విశేషం. చంద్రు గొండ మండలం పోకల గూడెం జడ్పీ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న గుండా ప్రణీత్, హౌస్ క్లీనర్ ప్రాజెక్టు, ఎనిమిదవ తరగతి చదువుతున్న గుండా నిశాంత్ క్లోత్ డ్రయర్, (బట్టలు ఆరబెట్టే యంత్రం )తయారు చేసి పంపగా విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు కు ఎంపికయ్యారు.వీరితో పాటు పాల్వంచ మండలానికి చెందిన ఎం డి సమీల్లాహ్ ఎంపికయినట్లు వారు తెలిపారు.. వీరికి ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ సెక్రెటరీ పోలూరి నాగేశ్వరావు అవార్డు అందజేసి అభినందించారు.. ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు అవార్డు గెలుచుకోవడం పట్ల, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు..

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్పాషా



చుంచుపల్లి, జనవరి 27 - ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండల పరిధిలోని విధ్యానగర్లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వెలుగు కిరణం గ్రామా సమాఖ్య కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితమయ్యే రోజులకు స్వస్తి పలకాలని సూచించారు. సమాఖ్య ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలవైపు అడుగులు వేయడం ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొని కుటుంబానికి బాసటగా నిలవాలన్నారు. బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేసి సంఖ్యలను ప్రోత్సహించాలని కోరారు. సమాఖ్య సౌకర్యార్థం భావన నిర్మాణానికి దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. స్థానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, కూనంనేని చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. అనంతరం సమాఖ్య సభ్యులు సాబీర్ పాషాను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి మురళి, స్థానిక నాయకులు, దాతలు వర్ధన్ రావు, శ్యామ్, కృష్ణ, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, రాంబాబు, మని, రామకృష్ణ, ప్రభ, సామినేని రామారావు, మాగోరెడ్డి, రాణి, ప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే...

### 'విద్యార్థులు-ఉన్నత భవిష్యత్తు' అనే అంశంపై సెమినార్ - పాల్గొన్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విద్యాసాగర్, సింగరేణి సీఎండీ బలరాం





*కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:*
మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, 'విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు' అనే అంశంపై సెమినార్‌లో విద్యార్థులను ఉద్దేశించి అంబేద్కర్ నిజమైన వారసులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అంగలకుర్తి విద్యాసాగర్, పే బ్యాక్ టు సొసైటీ నిజమైన వారసులు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంలు ప్రసంగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్ లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సెమినార్లో సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్న సభలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌లు సుమారు నాలుగు గంటల పాటు విద్యార్థులు ఏ విధంగా కష్టపడాలి ఏ విధంగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అనే అంశాల పైన చాలా క్షుణ్ణంగా సుదీర్ఘమైనటువంటి ఉపన్యాసం అందించి విద్యార్థులను ఉత్తేజపరచడం జరిగింది. సెమినార్ లో ముఖ్య అతిథి మాట్లాడే ముందు విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఎటువంటి ఆత్మహత్యలు చేసుకోకుండా విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ... విద్యార్థులకు ఎటువంటి కష్టనష్టాలు వచ్చినా తల్లిదండ్రులతో స్నేహితులతో తమ సమస్యలను పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, జిల్లా అధ్యక్షులు జంగా శ్యామ్‌చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజేష్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ జీవన్ కుసుమ నవీన్ కుమార్ పట్టణ నాయకులు అబ్దుల్ రహేమాన్ మహిళ దుర్గ భవాని స్వరూప రాణి నాయకత్వంలో విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాతృ మరణాలను నివారించేందుకు తక్షణ చికిత్స అందించాలి

### - డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్



*కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:*
మాతృ మరణాలు నివారించేందుకు తక్షణ చికిత్స అందించాలని, మాతృ మరణాలు నివారణపై వైద్యులతో డిఎం.హెచ్.ఓ భాస్కర్ నాయక్ సమావేశమయ్యారు. మాతృ మరణాలను నివారించేందుకు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు తక్షణ చికిత్స అందించాలని సూచించారు. మాతృ మరణాలు నివారణ పై ప్రసూతి (గైనకాలజిస్ట్) లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరు వివిధ మెటర్నరిల ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ... హై రిస్క్ ఉందని గుర్తించిన గర్భిణీ స్త్రీలకు సకాలంలో రిజిస్ట్రేషన్ చేసి వైద్యం అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చుని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వైద్యులు హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు గుర్తిస్తే వెంటనే అత్యాధునిక వైద్య సదుపాయం ఉన్న ఆసుపత్రులకు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో డిసి.హెచ్.ఎస్ రవి బాబు, ప్రసూతి వైద్యులు సరళ, ఫీసీషియన్, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకన్న, డాక్టర్ చైతన్య, డాక్టర్‌బాలాజీ నాయక్, డాక్టర్ మధువరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



*ములకలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపరలకు పెండింగ్ వేతనాలు చెల్లించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బుగ్గా నర్సమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్‌లకు గత ఏడాది కాలంగా జీతాలు రాకపోవంతో అవస్థలు పడుతున్నారని అన్నారు. కొన్ని నెలలు గ్రామ పంచాయతీ నిధుల నుండి స్వీపర్‌లకు వేతనాలు చెల్లించేవారని కాని నిధులు లేవని వంకతో స్వీపర్‌లకు వేతనాలు ఇవ్వాకుండా మానేశారని అన్నారు. ఏడాది కాలంగా వారికి జీతాలు లేకపోవడంతో వారి జీవనం దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం స్వీపర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నేరుగా వారి ఖాతాలోకి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, స్వీపర్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యవర్గ సభ్యులు సంగం అంజమ్మ, అన్నవరపు ఇందిర, పద్మ, కె సుజాత, పాలకుర్తి కల్పన, రాజేశ్వరి, వాణి, కృష్ణవేణి, జారె లక్ష్మి, రుక్మిణి, బొర్రా సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండించిన బిఆర్ఎస్



*ములకలపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:*
చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని మండల బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సామాన్యప్రజల పక్షాన మా గొంతు వినిపిస్తామన్నారు. అంతమాత్రం చేత దాడులు చేస్తారా అని అన్నారు. ఒక ప్రతిపక్ష నాయకుడు అధికారితో మాట్లాడే పరిస్థితి లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని అన్నారు. అదికారం శాశ్వతం కాదని అంతమాత్రం దానికే ఎగిరెగిరి పడితే వారికి కాలమే బుద్ధి చెబుతుందన్నారు. దాడులు ప్రతి దాడుల సాంస్కృతి మన దగ్గర లేదన్నారు. అలాంటి సాంస్కృతిని మీరు ఇక్కడ పరిచయం చేయాలనుకుంటున్నారా అని అన్నారు. ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడచిన హోంమంత్రి లేదని, ఇక లా అండ్ ఆర్డర్ ఎలా కంట్రోల్‌లో ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతిపక్ష నాయకులపై కేసులు, దాడులపై దృష్టిపెట్టారే తప్పా పరిపాలన మీద, పథకాల తీరుమీద దృష్టిపెట్టలేదన్నారు. ఏది ఏమైనా ఇటువంటి భౌతిక దాడులు చేయడం సరైన పద్ధతి కాదని, కలిసి మెలిసి ఉండాల్సిన పచ్చని పల్లెల్లో నెత్తుటి మరక అంటించారని అన్నారు. ఇకనైనా పరిపాలన మీద దృష్టిపెట్టి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# జీటీఏ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 27 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ( జి టి ఏ ) నూతన సంవత్సరం డైరీలు, కేలండర్‌లు ఆవిష్కరణ కార్యక్రమాన్ని బాబూక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యలో ఆవిష్కరించారు. కొత్తగూడెం టౌన్, మండల విద్యాశాఖాధికారి , జి టి ఎ సంఘ ముఖ్య సలహా దారుడు యం. ప్రభు దయాళ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు నిబద్ధతతో వృత్తికి అంకితమై పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు, బాబూ క్యాంప్ ప్రధాన ఉపాధ్యాయురాలు బి. నీరజ, టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు యం. శ్రీనివాస్, జి టీ ఏ సంఘ రాష్ట్ర కార్యదర్శి షేక్ దస్తగిరి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. లాల్ సింగ్, యం. మోహనరావు, ఉపాధ్యక్షుడు చందర్ రావు, మహిళా కార్యదర్శి సౌందర్య, భీమా, వెంకటేశ్వర్లు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ క్యాలెండర్ ఆవిష్కరణ



*రుద్రంపూర్, జనవరి 27 - ప్రభాతవార్త:*
మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ క్యాలెండర్‌ను రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొత్తగూడెం ఓల్డ్ డిపో వద్ద ఉన్న ఆ సంఘం కార్యాలయంలో సోమవారం మరిపెడ బంగ్లా, మహబూబాబాద్ జిల్లా, మదర్సా అరబియా ఇమ్దాదుల్ ఉలూమ్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది, యొక్క ఆవిష్కరణ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి, ఉర్దూఘర్ సెక్రెటరీ షరీఫ్, జావిద్, హమీద్, అన్వర్, జమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా లీగల్ అడ్వైజర్‌గా రాధాకృష్ణ

*కొత్తగూడెం టౌన్, జనవరి 27 - ప్రభాతవార్త:*
లంబాడీ హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ అడ్వైజర్‌గా ధరావత్ రాధాకృష్ణ నియమితులయ్యారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంటూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ నియామక పత్రం అందిచారు. ఈ సందర్భంగా ధరావత్ రాధాకృష్ణ మాట్లాడుతూ... గిరిజన తెగల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసేస్తానని పేర్కొన్నారు. వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌కు, న్యాయవాది, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, చందర్ నాయక్, జాతీయ, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ
## చిలుకూరు రైతుల్లో హర్షతిరేఖాలు

మధిర జనవరి 27 ప్రభాతవా ర్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు భరోసా నిధులు సోమవారం సాయంత్రం రైతుల ఖాతాల్లో జమయ్యాయి. గణతంత్ర దినోత్సవం నాడు నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఆ దిశ గా ప్రతి మండలానికి ఓ గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాలను ప్రారంభించింది. దీనిలో భాగంగా మధిర మండలంలో చిలుకూరు గ్రామంలో ఆదివారం గ్రామసభ నిర్వహించిన అధికారులు తమకు వచ్చిన తమ వద్ద ఉన్న దరఖాస్తులు నివేదికల ఆధారంగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేశారు. గ్రామంలో మొత్తం 809 మంది రైతులు ఉండగా, వీరిలో 769 మందికి ఖాతాలు ఉన్నాయి. మిగిలిన కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారు, భూ బదలాయింపు చేసుకున్న వారు ఇతరత్రా భూమిని సొంతం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోగా వారిని లబ్ధిదారులుగా గుర్తించే ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని వీరికి కూడా రైతు భరోసా మొత్తాలు ఖాతాలలో జమవుతాయని మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడంతో చిలుకూరు గ్రామంలో రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెరిగిన మొత్తం తో కలిపి ఎకరాకు 6000 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం రైతు భరోసా కింద అన్ని గ్రామాల రైతులకు నిధులు విడుదలను చేపట్టేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన రైతు పక్షపాతిగా ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులను విడుదల చేయడం జరిగిందని వెల్లడించడం తెలిసిందే.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ
## రెపల్లేవాడ రైతుల్లో ఆనందం.
## .భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతన్నలు సంబరాలు

చింతకాని జనవరి 27 ప్రభాతవా ర్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు భరోసా నిధులు సోమవారం సాయంత్రం రైతుల ఖాతాల్లో జమయ్యాయి. గణతంత్ర దినోత్సవం రోజు నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఆ దిశ గా ప్రతి మండలానికి ఓ గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాలను ప్రారంభించింది. దీనిలో భాగంగా చింతకాని మండలంలో రెపల్లెవాడ గ్రామంలో ఆదివారం గ్రామసభ నిర్వహించి అధికారులు తమకు వచ్చిన తమ వద్ద ఉన్న దరఖాస్తులు నివేదికల



ఆధారంగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేశారు. గ్రామంలో మొత్తం రైతులుకు,. మిగిలిన కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారు, భూ బదలాయింపు చేసుకున్న వారు ఇతరత్రా భూమిని సొంతం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోగా వారిని లబ్ధిదారులుగా గుర్తించే ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని వీరికి కూడా రైతు భరోసా మొత్తాలు ఖాతాలలో జమవుతాయని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఎంపీడీవో రెబల్లె రామయ్య తెలిపారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడంతో రేపల్లెవాడ గ్రామంలో రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెరిగిన మొత్తం తో కలిపి ఎకరాకు 6000 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం రైతు భరోసా కింద అన్ని గ్రామాల రైతులకు నిధులు విడుదలను చేపట్టేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన రైతు పక్షపాతిగా ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులను విడుదల చేయడం జరిగిందని ఖమ్మం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రైతులు సంబరాలు జరుపుకున్నారు

# యుటిఎఫ్ పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



బోనకల్. ప్రభాతవార్త,,

టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల పాకెట్ క్యాలెండరు ను మధ్యాహ్న భోజన సమయంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు సోమవారం నాడు ముష్టికుంట ఉన్నత పాఠశాలల్లో ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాకెట్ క్యాలెండర్లో విద్యారంగానికి సంబంధించిన విషయాలు ఉపాధ్యాయులకు సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, జీతభత్యాలకు సంబంధించి వివరాలు ఉంటాయని ఉపాధ్యాయులు పాకెట్ కాలెండర్ను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు మరియు సర్వీస్ లో వచ్చే జీతభత్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కమలాకర్, నవీద్ పాషా, సుజాత, సత్యవతి, సుభాని, సరస్వతి ,ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు మన బడి బిల్లులు ఇప్పించండి

బోనకల్. ప్రభాతవార్త,,



గత మూడు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పేరిట స్కీం ని ప్రవేశపెట్టింది. అందులో భాగంగా బోనకల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి 10 లక్షలు మంజూరయ్యాయి. వీటిని ఆయా పాఠశాలల చైర్మన్లు పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టారు. బోనకల్లు ప్రైమరీ స్కూల్ చైర్మన్ బొబ్బిళ్ళపాటి రాజు స్కూల్ అభివృద్ధిని చేపట్టాడు. సోమవారం బోనకల్ రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రజావాణి అధికారులకు తన గోడును విని పించుకున్నాడు. నాది చాలా బీద కుటుంబమని బయట అప్పులు చేసుకొచ్చి స్కూలు అభివృద్ధి పనులు పూర్తి చేసి దాదాపు మూడు సంవత్సరాలు అయినను నాకు ఇంతవరకు డబ్బులు రాలేదని. అప్పులు తీసుకొచ్చిన కాడ వడ్డీలు బాగా పెరుగుతున్నాయని నాకు సాధ్యమైనంత త్వరగా డబ్బులు ఇప్పించాలని లేనిచో నాకు ఆత్మహత్య శరణ్యమని ప్రజావాణి అధికారుల దగ్గర వాపోయాడు. తను పడుతున్న ఆర్థిక ఇబ్బందులను వినతి పత్రంపై రాసి సోమవారం ప్రజావాణి అధికారులకు సిపిఎం నాయకుడు తెల్లాకుల శ్రీనివాసరావు తో కలిసి అందజేశారు.

# నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి సీఐ మురళి



ముదిగొండ ప్రభాతవార్త.

గ్రామాలలో నేరాలను నియంత్రించడానికి ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తాయని ముదిగొండ పోలీస్ స్టేషన్లో మండల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సదస్సులో ముదిగొండ సీఐ ఓ. మురళి ,అన్నారు . ప్రతి ఒక్క గ్రామంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు వారి వ్యాపార స్థలంలో సీసీ కెమెరాలు అమర్చుకోవడం వలన నేరాలను 90 వరకు తగ్గించుకోవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా పదిమంది వ్యక్తులతో సమానమని నేరాలను చేసే వారిని సిసి కెమెరాలు గుర్తిస్తాయని వాటి ప్రాముఖ్యత గురించి మండల ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండల మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# బాధిత కుటుంబానికి అండగా ఆశ్రయ సేవా సొసైటీ



బోనకల్: ప్రభాతవార్త :

మండ్నల లో గల లక్ష్మీపురం గ్రామం లో . రోడ్డు నిర్మాణం పనులలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గత వారంక్రితం మృతి చెందిన యంగల నవీన్ (25) యువకుడు కుటుంబానికి. ..50 ల బియ్యం 5.వేల రూపాయల నగదు ను గోవిందాపురం (లి) గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు. మందా వెంకయ్య చేతులు మీదుగా మృతిని భార్యకు అందించారు...ఆశ్ర యసంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లడుతూ. ఇంత చిన్న వయసు లో నవీన్ మృతి చెందటం చాలా బాధాకరం అని , ఇద్దరు పిల్లలు ను భార్య పరిస్థితి నీ చూసి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మి పురం గ్రామం అంటే తన కుటుంబం లాగా భావిస్తానని ఇరుగు నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు. మందా వెంకయ్య, విజయ రాజు , మర్రి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డిపర్తి వెంకటేష్, నిజం రిపోర్టర్ యంగల గౌతం, ఇరుగు రమేష్, కుక్కల నిఖిల్, పాటిమళ్ళ వంశీ, ఇరుగు కిరణ్, నవీన్. కొరివి వంశి, తదితరులు పాల్గొన్నారు

# యుపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకునేలా కృషి చేయాలి



బోనకల్: ప్రభాతవార్త,,

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్ట నున్న యుపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో తాసిల్దార్ అని శెట్టి పొన్నం చందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, తాజాగా కేంద్ర ప్రభుత్వం మరింత ఇబ్బందులకు గురి చేసే పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అన్ని మండలాలలో తాసిల్దార్ కు వినతి పత్రాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా నాయకులు రత్నకుమార్, కొమ్ము శ్రీనివాసరావు, సిహెచ్ రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వరరావు, నాయకులు ఝాన్సీ రాణి, రవికిరణ్ రామారావు రాజేష్ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డుతో అరుదైన గౌరవం

కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాట యోధుడని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చిప్పలపల్లి రఘుపతి మాదిగ, చిప్పలపల్లి పుల్లయ్య మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ, మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగలు అన్నారు.గత 30సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలను ప్రజా వ్యవహారాల మీద చైతన్యం చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంద కృష్ణ మాదిగ కృషిని గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడం హర్షనీయమని సోమవారం పేర్కొన్నారు.పద్మశ్రీ అవార్డుతో కృష్ణ మాదిగకు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. దివంగత సీఎం డా॥ వైఎస్ హయాంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి న్యాయం చేయాలని వీరోచిత పోరాటం చేసి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసేందుకు కృష్ణ మాదిగ ఎంతో కృషి చేశారని స్పష్టం చేశారు.

# ట్యాంకులు శుభ్రం చేస్తే ఆయిల్ రావడం సహజం

**ఇది నిరంతర ప్రక్రియ**

**గత ఏడాది కూడా 40టన్నుల**

**సిపిఓ వెలికితీశాం**

**ఆయిల్‌ఫెడ్ మేనేజర్ల వివరణ**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అన్‌సీజన్‌లో రొటీన్‌గా జరిపే పామాయిల్ మిల్లుల వార్షిక మెంటెనెన్స్ ఆయిల్‌ఫెడ్‌కి వరమేనని అశ్వారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు పేర్కొన్నారు. "పామాయిల్ రైతుకి చీకటి దెబ్బ" శీర్షికతో సోమవారం ప్రభాతవార్త అందించిన కథనానికి స్పందించిన ఈ అధికారులు.,కొత్తగూడెం డిపిఆర్ఓ ద్వారా రిజాయిండర్ పంపి, ఎలాగైనా ఇది పేపర్లో రావాలని కోరిన దరిమిలా ఇది ఇస్తున్నాం. వారి వివరణ యదాతథంగా ఇలా ఉన్నది. మైంటెనెన్స్ ఒక వరమేనని వాళ్ళు పరోక్షంగా ఎందుకు అన్నారంటే.,మైంటెనెన్స్ కోసం ఫ్యాక్టరీని షడ్‌డౌన్ చేస్తారు. అలా చేసిన సందర్భంగా యూనిట్‌లో మరమ్మతు కోసం ప్రాసెస్‌లో వాడుకునే ట్యాంకులు..,అంటే "ఇంటర్మీడియట్, క్లారిఫైర్, ఆయిల్‌స్టోరేజ్ ట్యాంకులు, ఈక్విలైజేషన్‌పిట్" ఈ భాగాలను శుభ్రం చేయడం పరిపాటి అని ఆ ఇద్దరూ ఈ రిజాయిండర్‌లో చెప్పారు. మరి ఇలా శుభ్రం చేయడం ద్వారా ఏకంగా అడుగుబొడుగూన ఎక్కడో అంటుకుపోయి ఉన్న 68టన్నులకు పైగా క్రూడ్‌పామాయిల్ బయటికి వచ్చిపడిందంటే "ఫ్యాక్టరీ మైంటెనెన్స్" ప్రక్రియ నిజంగా అదృష్టమే అనేది వారి పరోక్ష అభిప్రాయం. ఇక్కడ మిగిలిపోయిన వ్యర్థాలు, పామాయిల్లో మిళితమైపోయిన స్లడ్జ్‌ని, ట్యాంకుల్లో టోడింగ్‌కి అందకుండా దాక్కున్న ఆయిల్, మరమ్మతు సందర్భంగా వాతావరణ వేడితో సుదీర్ఘమైన సహజమైన, విభజన ప్రక్రియ ద్వారా ఆయిల్‌ని వ్యర్థాలను వేరుపరచి పామాయిల్‌ని వెలికితీయడం జరుగుతుందని ఆ ఇద్దరూ వారి సాంకేతిక పరిభాషలో విడమరచి వివరించారు. ఇలాంటి పనిచేయడం ద్వారా 68.250 టన్నుల సిపిఓ (దీన్ని సిపిఓనే అంటారనుకుంటా) సేకరించి, ఈ విషయాన్ని హైద్రాబాద్‌కి చెప్పి, వారి అనుమతితోనే 05.12.2024 తేదీన ఫెడరేషన్ అక్కౌంట్‌కి జతచేశామన్నారు. ఇందులో ఎక్కడా ఫెడరేషన్‌కి ప్రత్యేక లాభాలేవీ లేవని, అలానే రైతుకీ నష్టం లేదని, నడుస్తున్న ఆయిలియర్‌లో ఈ సరుకుని "ఓఈఆర్‌కి" కలిపేస్తామని వారు స్పష్టం చేశారు. ఐతే మరి ఈ 68.250 టన్నులు 2024 అక్టోబర్‌తో ముగిసిన 2023-2024 ఆయిలియర్‌లో రైతుకి కలవలేదు కదా, ఇప్పుడు కలుపుతామంటున్నారు ఒకవేళ ధరలు అనుకోకుండా పడిపోతే వాటిని కూడా సరిచేస్తారా అనేది మాత్రం స్పష్టం కాలేదు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 27.




మండల కేంద్రం లోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ నందు అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ ఆద్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి హాజరైన భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అర్హులకు న్యాయంచేయకుంటే పోరాటమే,ప్రజా పాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కేవలం ప్రజలను ముంచటం కోసమే అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు సెలక్షన్ లిస్ట్ అంతా తప్పులు చేశారని అర్హులైన పేదలందరికీ కేటాయించలేదుఅని కాంగ్రెస్ పార్టీ ఏడాది గా దరఖాస్తులను స్వీకరిస్తూ టైంపాస్ పాలన చేస్తూ ప్రజలను గోసపెడుతుంది అని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇల్లు, రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డులు,ఇల్లులు,ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు మరియు రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిభందనలు పేరుతో కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.భూమి లేని ప్రతి పేదవాడికి ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి అలంకారంలో భద్రాద్రి రాముడు :

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :

భద్రాచలం శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి దేవస్థానము లో స్వామి వారు భక్తులకి ముత్తంగి అలంకారం లో దర్శనం ఇచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవా కాలం నిత్య బలిహరణ, అభిషేకం తదితర నిత్య పూజాది కార్యక్రమాలు యధావిది గా జరిపారు. అనంతరం బేడా మండపం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పై స్వామి వారి నిత్య కళ్యాణం వైభవం గా నిర్వహించారు.



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త :



పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ నందు ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశం ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్ పాల్గొని మాట్లాడుతూ..... 30 ఏళ్ళ ఆత్మగౌరవ పోరాట యోధులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ సమాజానికి దక్కిన గౌరవం అని అన్నారు. మందకృష్ణ మాదిగ పేదల సంక్షేమం కోసం చేస్తున్న పోరాటం పద్మశ్రీ తో సత్కరించడం సంతోషకరమని అన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమానికి భద్రాచలం నుండి ఇంటికొక వ్యక్తి సంకకు డప్పుతో మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎస్పి, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, ఉంగుటూరు వీరరాఘవులు, మంద నరేష్, గోడెటి వెంకన్న, శెట్టి బాలాజీ, తోకల సాయి, నగేష్, నరం దాస్ శివకృష్ణ, నవీన్, ఎంఎంఎస్ జిల్లా నాయకులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, గద్దల కృష్ణవేణి, తోకల సమత, కోటా ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ వైద్యురాలి తీరుపై నిరసన చేపట్టిన వైద్య సిబ్బంది

పినపాక ప్రభాత వార్త, జనవరి 27.



మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పట్ల వైద్యురాలు దుర్గాభవాని ప్రవర్తిస్తున్న తీరును ఖండిస్తూ వైద్య సిబ్బంది వైద్యురాలు దుర్గ భవానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన చేపట్టారు. సిబ్బంది చేపట్టిన నిరసన దీక్షకు వైద్య ఆరోగ్యశాఖ ఐఎన్టియుసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గొంది వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న క్యాజువల్ సెలవులు సైతం వారు వినియోగించుకోకుండా వైద్యురాలు చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్షలకు వెళ్లే సమయంలో సిబ్బందికి సెలవు ఇవ్వకుండా ఆబ్సెంట్ వేస్తున్నారన్నారు. సిబ్బందికి అధిక పని వేళలు చేయాలంటూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. సిబ్బంది పట్ల వైద్యురాలు తీరును నిరసిస్తూ నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లుగా తెలియజేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వైద్యురాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా దీక్షలు విరమించేది లేదని తెలిపారు.దీక్షలలో కరకగూడెం,జానంపేట వైద్య సిబ్బంది సైతం మద్దతు తెలిపారు. ఇట్టి విషయమై వైద్యురాల దుర్గాభవానిని వివరణ కోరగా తాను ఎటువంటి ఎంక్వయిరీ కైనా సిద్ధంగా ఉన్నానని వారి పని వేళలు వారిని పనిచేయమంటే తప్పు అవుతుందా? ఇలా అయితే ఏజెన్సీలో ఎలా సేవ చేస్తాం అని చెప్పుకొచ్చారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎవరి పనివేళలో వారిని చేయమని చెబుతున్నామని ఎవరిని వ్యక్తిగతంగా దూషించడం లేదని వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. వారి సెలవులు వినియోగించుకోవడంపై ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. ఒకేసారి ఇద్దరు స్టాప్ నర్సులు సెలవులో ఉంటే రోగులకు సేవలు అందించడం ఎలా సాధ్యమవుతుందని సంబంధిత సిబ్బందిని ప్రశ్నించానన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు ప్రజలకు 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రస్తుతం వైద్యశాలలో మరొక వైద్యుల సహాయం ఉన్న తాను ఒక్కరే పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నానని తెలిపారు.

## పాతకాలపు వస్తువులన్నీ సేకరించి మ్యూజియంలో ఉంచాలి

**ఐటిడిఏపిఓబి. రాహుల్**

భద్రాచలం,27 జనవరి, ప్రభాతవార్త :

ఐ టి డి ఏ ప్రాంగణంలో పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబు చేస్తున్న మ్యూజియంలో గిరిజన సంస్కృతికు సంబంధించిన వేరే ఇతర పాతకాలపు వస్తువులు ఏమైనా ఉంటే సేకరించి మ్యూజియంలో ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత గిరిజన ప్రతినిధులకు సూచించారు. సోమవారం నాడు ఉదయం పివి టీజీ గిరిజన ప్రతినిధులు మరియు కమిటీ సభ్యులతో కలిసి ఆయన మ్యూజియమును సందర్శించి బోటింగ్ షికారు చేసే చెరువు పనులు, చిన్నారులకు ఏర్పాటు చేస్తున్న క్రీడా స్థలం మరియు బాక్స్ క్రికెట్ గ్రౌండ్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాతకాలపు గిరిజన కల్చర్లకు సంబంధించిన కళాఖండాలు చాలావరకు సేకరించి మ్యూజియంలో సమకూర్చడం జరిగిందని, ఇంకా పాతతరంకి సంబంధించిన కళాఖండాలు ఇతర వస్తువులు ఏమైనా ఉంటే గ్రామాలలో సేకరించి అందజేయాలని అన్నారు. 90 శాతం గిరిజన సంస్కృతికి సంబంధించిన అన్ని పాతకాలపు వస్తువులు సమకూర్చడం జరిగిందని, కాకపోతే గిరిజనులు గిరిజన సంప్రదాయ ప్రకారం చేసుకునే పెళ్లి తంతుకు సంబంధించిన వస్తువులను మ్యూజియంలో సమకూర్చి దానికి సంబంధించిన వివరాలు పర్యాటకులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని, శ్రీరామనవమి నాటికి మ్యూజియం పనులు పూర్తిచేసి వచ్చే భక్తుల కొరకు తప్పనిసరిగా మ్యూజియం సందర్శించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని, అందుకు గిరిజన ప్రతినిధులు ఇప్పటినుండే మ్యూజియం సంబంధించిన కళాఖండాల గురించి ప్రతి గ్రామంలో తెలిసే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్ ఓ భాస్కర్, ఏసీఎంఓ రమణయ్య, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డిఇ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**

**ఫిబ్రవరి 10న మాత్రలు వేయించాలి**

**ఫిబ్రవరి 10న మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17న మాత్రలు వేయాలి**

**19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు వేయించాలి**

**30న కుష్టు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహాలి**

**నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధి నివారణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష**



**ఖమ్మం, జనవరి 27 ప్రభాత వార్త :**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 మంది ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు, 1618 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2 లక్షల 36 వేల 676 మంది విద్యార్థులు, మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి. నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 1339 మంది ఆశావర్కర్లు, 1739 మంది అంగన్వాడి టీచర్లు, 1260 మంది వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనీమియా వంటి వ్యాధుల విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జనవరి 30 నాడు గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని, మనకు కుష్టు వ్యాధిగ్రస్తులు తగ్గుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ వ్యాధి వస్తుందని అన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట రమణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న సబ్ ఇన్స్పెక్టర్కు వీడ్కోలు

**క్రైమ్ ఖమ్మం జనవరి 27 ప్రభాతవార్త :**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో కమాండ్ కంట్రోల్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న జి కృష్ణారావుకు పదోన్నథి పై సబ్ ఇన్స్పెక్టర్గా మహబూబాబాద్ కు బదిలీ జరిగింది సోమవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి స్టార్స్ బహుకరించి న ఆయన వివిధ పోలీస్ స్టేషన్లో పలు హోదాల్లో బాధ్యతలు నిర్వహించి సమర్ధవంతంగా పనిచేశారు.

# 28న ఖమ్మంలో పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయండి



**ఖమ్మం విద్యా విభాగం జనవరి 27, ప్రభాతవార్త:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో ఖమ్మం పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం, అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు సాగర్ భాను రవికుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



## ప్రజావాణిలో పాల్గొన్న మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాత వార్త**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు పాల్గొన్నారు. కార్పొరేషన్ పరిధిలోగల ప్రజలందరికీ శాఖపరమైన సమస్యలను నేరుగా దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను సులువుగా పరిష్కరించబడుతున్నాయన్నారు. వార్డు సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్లలు రేషన్ కార్డుల దరఖాస్తుచేసుకున్న రానివారు వార్డ్ సభలలో మరొకసారి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంక్వయిరీ నిర్వహిస్తారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏసీపి వసుంధర, ట్పి జి శ్రీనివాస్, ర్చ్ని శివలింగం లింగయ్య, సి. సి. రాంబాయి, శానిటేషన్ సూపర్వైజర్, సాంబయ్య ఆపరేటర్లు ఉన్నారు.

## నర్సరీ ఏర్పాటుకు స్థలం కేటాయించిన రెవెన్యూ అధికారులు

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాత వార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ యందు మొక్కలు పెంపకానికి ఒక నర్సరీ ఏర్పాటు కోసం భూమిని కావాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య కలెక్టర్ కు అభ్యర్థన పెట్టగా, స్పందించిన కలెక్టర్ గారు రెవెన్యూ అధికారులకు చెప్పగా స్పందించిన రెవెన్యూ అధికారులు సర్వే చేసి, 52 డివిజన్లోని ఎన్ఎస్పి ల్యాండ్ లో 36 కుంటలని భూమిని పంచనామా చేసి మున్సిపల్ అధికారులకు ఇవ్వడం జరిగినది.

## 39వ డివిజన్ కార్పొరేటర్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాత వార్త**



వారం రోజుల క్రితం 39 వ డివిజన్ కార్పొరేటర్ మడూరి ప్రసాద్ ఇంట్లో జారిపడి కాలు కు ప్యాక్చర్ కావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ 39వ డివిజన్లో సమస్యలను గురించి మంత్రికి వివరించారు. కార్పొరేట్ను పరామర్శించిన వారిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు మడూరి సైదారావు, డివిజన్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు(బీటీపీఎస్) క్రీడాకారులను సోమవారం చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల పాల్వంచలో నిర్వహించిన హాకీ, బాస్కెట్‌బాల్ ఇంటర్‌సర్కిల్ టోర్నమెంట్ నందు బీటీపీఎస్ క్రీడాకారులు పాల్గొని బాస్కెట్‌బాల్ ఈవెంట్ నందు తృతీయ బహుమతి సాధించడం పట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తీ నర్సింహారావు, కెప్టెన్ ఉదయ్‌కుమార్, జట్టు సభ్యులు పి.రవితేజ, విజయ్‌రామ్, నాగేశ్వరరావు, షాజిద్, రమేష్, గని, సతీష్‌రెడ్డి, రైసాబ్, అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో భార్యా భర్త మృతి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



మణుగూరు మండలంలో భార్యాభర్త ఇద్దరూ అనార్యోగంతో మృతి చెందారు. మండలంలోని పగిడేరు గ్రామానికి చెందిన కర్నె సోమయ్య(70) ఈ నెల 24వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో భర్త మరణాన్ని తట్టుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న భార్య కర్నె నాగమ్మ(60) సోమవారం మృతి చెందింది. ఇద్దరూ రెండు రోజుల వ్యవధిలో మృతి చెందారని స్థానికులు తెలిపారు. వీరికి ఐదుగురు కుమారులు ఉన్నారు. ఆ గ్రామంలో రెండు రోజుల వ్యవధిలోనే భార్యాభర్త ఇద్దరూ చనిపోవడంతో గ్రామస్తులు, బంధువులు కంటతడి పెట్టారు. పలువురు వారి మృతదేహాలను సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## టీజీ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా భూక్యా శంకర్‌నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టీజీ టీటీఎఫ్) జిల్లా అధ్యక్షునిగా భూక్యా శంకర్‌నాయక్ ఎన్నికైనట్లు తెలిపారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 26న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లోతువాగు ఎస్ఆర్‌గార్డెన్ ఫంక్షన్‌హాలు నందు టీజీ టీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు ఈ సమావేశంలో నూతన జిల్లా జంబోకమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## స్కూలు బస్సులు అతివేగంగా నడుపరాదు

**- జిల్లా మోటార్‌వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటపుల్లయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :

స్కూలు బస్సులను అతివేగంగా నడుపరాదని జిల్లా మోటార్‌వెహికిల్ ఇన్స్‌పెక్టర్(ఎంవీఐ) వెంకటపుల్లయ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరులోని స్నేహాగార్డెన్స్‌నందు మణుగూరు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతావారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఎవ్వరు కూడా డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్‌ఫోను వాడకూడదన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్, మణుగూరు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరవింద్‌కుమార్, యూసఫ్‌షరీఫ్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఇసాక్ థామస్, సంపత్‌రెడ్డి, మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల ప్రైవేటు స్కూల్స్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కడుపుమంటతో అసత్యప్రచారాలు

**- పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



ప్రజాప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలు ఎక్కడ అభివృద్ధి చెందుతారోనని కడుపుమంటతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ప్రభుత్వ పథకాలపై అసత్యప్రచారాలు చేస్తున్నారని పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదప్రజల రాజ్యమని, ప్రతిఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒకేసారి 4పథకాలు అమలపై బీఆర్ఎస్ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పదేళ్లలో మీరేంచేశారో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్‌కార్డు, ఇల్లు ఇవ్వలేదని వారు కూడా సామాజిక మాద్యమాల్లో నీతులు వల్లిస్తున్నారని అన్నారు. ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మిప్రగతి, సతీష్, దారా అశోక్, మనోజ్‌కుమార్, చైతన్యనాయుడు, లిఖిత్, లతీఫ్, ప్రవళిక, గొల్లపల్లి నరేష్‌కుమార్, కరుణ్‌రెడ్డి, అజిత్ పాల్గొన్నారు.

## అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టడం నీచమైన చర్య

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలో ప్రజాపాలన గ్రామసభలో బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై ప్రశ్నించినందుకు వారిపై అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టడం నీచమైనచర్య అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై గ్రామపంచాయతీ కార్యదర్శితో అక్రమంగా అట్రాసిటీ కేసులు పెట్టించారని, ఈ అక్రమకేసులకు నిరసనగా ఈ నెల 29న టేకులపల్లి తహాశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఏఐటీయూసీ లక్ష్యం

**- ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :



సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఏఐటీయూసీ లక్ష్యమని సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్(ఏఐటీయూసీ) మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం వద్ద నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన స్ట్రక్చర్ సమావేశాలను పునరుద్ధరించామని, అనేకసమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యంతో చర్చించామన్నారు. మణుగూరు ఏరియాలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని కోరామని, అందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. తమ యూనియన్ బలోపేతానికి ఆర్థిక చందా రాసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ మల్లెల రామనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, రాజశేఖర్, నర్సింహారావు, షరత్, జావిద్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ ఫార్మర్ నెపంతో గిరిజనుడిని హతమార్చిన మావోయిస్టులు

చర్ల ప్రభాతవార్త :



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని కేశముండి పారా గ్రామం లో సోడి భద్రు సల్వాజుడుంలో పని చేస్తుం డగా ఆదివారం రాత్రి 7 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి గొడ్డలితో అతి కిరాతకంగా మావోయిస్టు లు నరికి చంపారు. ఘటనా స్థలం వద్ద సీపీఐ మావోయిస్ట్ భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ పేరుతో కరపత్రాన్ని అక్కడే వదిలి వెళ్లారు. అందులో సాల్వాజడుం లో పని చేస్తూ మావోయిస్టు ల ఆచూకి పోలీసులకు చెబుతున్నాడని అందుకే హతమార్చామని, మావోయిస్టులకు ఎవరు వ్యతిరేకంగా ప్రవర్తించిన ఎవరికయినా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ ఘటనతో ఆ గ్రామం తో పాటు చుట్టు ప్రక్క గ్రామాలలో భయందోళన వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న భైరంఘర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో పోలీసులు నిరంతరం విజయం సాధించడంతోపాటు కోర్ ఏరియాలో కొత్త భద్రతా శిబిరాన్ని నిర్మించడం వల్ల మావోయిస్టు పార్టీ చాలా నష్టపోయిందని అందుకే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

**- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జి.నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27 :

వచ్చేనెల 20న ఆరు గ్యారెంటీలు అమలుచేయాలని ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జి.నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని వాసవీ సురక్షాబస్టాండ్ వద్ద ఛలో హైదరాబాద్ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికలముందు ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాలు చేసిన కాంగ్రెస్‌ప్రభుత్వం 14నెలలు గడుస్తున్నా ఏఒక్క హామీని కూడా సరిగా అమలుచేయలేదని అన్నారు. ఇచ్చిన అన్ని హామీలను అమలుచేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, నాసర్‌పాషా, జక్కుల రాంబాబు, మంగీలాల్, ఆదిలక్ష్మి, సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి, ప్రణయ్‌కుమార్, వైఎస్.రెడ్డి, లాలయ్య, నల్లా రమేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాల మూలాలను గుర్తించాలి



**గుండాల, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతాలకు సైతం గంజాయి, మత్తు పదార్థాలను విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న వారి మూలాలను గుర్తించి నియంత్రించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి డిమాండ్ చేశారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ పదార్థాల నియంత్రణలో అధికారుల బాధ్యత రాహిత్యం వల్ల గ్రామాలలో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సులభంగా దొరుకుతున్నాయని తెలిపారు. నియంత్రించే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు సేవించిన యువకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయి కుటుంబాలు రోడ్డున పడుతుంటే వ్యాపారులు మాత్రం లక్షల రూపాయలు అక్రమ సంపాదన గడిస్తూ సమాజ వినాశనానికి పాల్పడుతున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకున్న యువకులు వ్యక్తిగతంగా నష్టపోతు విచక్షణ కోల్పోయి మహిళల మీద దాడులు, అత్యాచారాలకు ఉసిగొల్పే ప్రేరేపితంగా మారిన ప్రమాదకర పరిస్థితిని నియంత్రించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు .మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన అమాయకులను జైల్లో వేయడం కాదని, మూలాలను అంతమొందించే ప్రక్రియకు సంబంధిత అధికారులు పూను కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, పి వై ఎల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూనెం మంగయ్య, వూకె శ్రావణ్, పివైఎల్ మండల నాయకులు కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నకు ఐఎఫ్టియు నివాళులు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల హక్కులు, సౌకర్యాల కోసం నిరంతరం పోరాడిన కామ్రేడ్ జటంగి వెంకన్న ఐ ఎఫ్ టి యు నివాళులు అర్పించినట్లు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి. రాష్ట్ర నాయకులు ఎండి రాశుద్దిన్ .డి ప్రసాద్ తెలిపారు. తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు )టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో మండల అధ్యక్షులు మూడు బిచ్చ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ... కామ్రేడ్ జే కే కార్మికుల కు రావలసిన హక్కులు సౌకర్యాలపై గ్రామపంచాయతీ కార్మికులను ఐక్యం చేశాడని వారిని సంఘటిత పరిచి వారి సమస్యలపై పోరికేక వినిపించాడని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుడిగా కొనసాగుతూ ఆ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారని నిరంతరం కార్మికుల సమస్యలపై తను కార్మికులను చైతన్యవంతం చేశాడని అన్నారు కామ్రేడ్ జే కే లేని లోటు తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( ఐ ఎఫ్ టి యు) కు మరియు వారి కుటుంబానికి తీవ్రమైన లోటని .అన్నారు . కామ్రేడ్ జే కే ఆశయాల కోసం యూనియన్ అభివృద్ధి కోసం . ఉద్యమించడమే కామ్రేడ్ జేకేకు అర్పించే నివాళి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ఈసం మహేష్ నాయకులు కత్తుల ఎర్రయ్య. తార్యా .లింగ ఉదయ్ భాస్కర్. రాజేందర్. సంపత్. బాబు. లక్ష్మయ్య. చందు. బోడ మంచా. శంకర్ నరసయ్య .సైదులు దుర్గ .పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఎంఎల్ఏ..భరోసా



**ఇల్లందు, జనవరి 27, ప్రభాతవార్త:**

మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఎట్టి నరేష్ ఈనెల 11న జండాల వాగు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిశారు. వారితో మాట్లాడిన తర్వాత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఏమైనా ఇబ్బంది ఉంటే అన్నివేళలా తనని కలవచ్చని తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉపముఖ్యమంత్రి కి రైతు సంఘం వినతి

**కొణిజర్ల జనవరి 27 ప్రభాత వార్త :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు రైతు సంఘం నాయకులు వ్యవసాయ భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకంద్వారా వ్యవసాయ పంట భూములకుసాగర్ నీరు అందించాలనివినతి పత్రాన్ని సమర్పించారు. శనివారంచిన్నగోపతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి హాజరైన బట్టి విక్రమార్కకు రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న గోపతి బోడియా తండా వ్యవసాయ భూములకు బోర్లు కింద భావిల కింద పంట సాగు చేసుకుని బోర్లలో బావిలలో భూగర్భ జలాలు పడిపోవటంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు అబ్బులు పాలై ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదనతో కూడిన విన్నతను సమర్పించారు. చుట్టూ నీటి వనరులు కు అవకాశం ఉన్న ఆ ప్రాంతాన్ని సద్వినియోగంలోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతి సమర్పించిన వారిలో రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు వీరన్న బానోతు వెంకన్న ఉన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం.

**.కొణిజర్ల జనవరి 27 ప్రభాత వార్త :**



గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన మండల పరిధిలో గల తనికెళ్ళ గ్రామ శివారు పరిధిలో గల ఎన్ఎస్పీ కాలువలో గుర్తించినట్లు స్థానిక ఎస్సై జి సూరజ్ తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం సాయంకాలం తనికెళ్ళ ఎన్ఎస్పీ కాలువలో ఓ గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చినట్లుగా గుర్తించిన స్థానికులు వెంటనే స్థానిక కొణిజర్ల పోలీస్ వారికీ సమాచారం అందించగా హుటాహుటిన వెళ్లిన ఎస్సై జి సూరజ్ శవాన్ని పరిశీలించి అనంతరం బయటకు బయటకు తీటకు ఎవరూ ముందుకు రాకపోవడంతో అన్నం సేవా ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావుకు సమాచారం అందించగా అతను వచ్చి కుళ్లిపోయి ఎముకలు బయటపడిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీసి సహాయం చేయగా పరిశీలించిన ఎస్సై పురుషుని మృతదేహం గా నీలిరంగు టీ షర్టు,జీన్ ప్యాంటు ధరించినట్లుగా గుర్తించి,కేసు నమోదు చేసి అనంతరం ఖమ్మం ప్రభుత్వ మార్చురీకి తరలించి భద్రపరచినారాని, ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపి పూర్తి సమాచారం తెలియాల్సి ఉందన్నారు.. పూర్తిస్థాయిలో కూలిపోయిన మృతదేహాన్ని బయటకు తీసిన అన్నం ఫౌండేషన్ అన్న శ్రీనివాసరావుని, వారి సేవలను పోలీస్ వారు,ప్రజలు కొనియాడి అభినందనలు తెలిపారు.

## నిలిచిపోయిన ఊట్కూరు, గాదేపాడు ఆర్టీసీ బస్సు సర్వీసులు

**కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**

ఊట్కూరు, గాదేపాడు ఆర్టీసీ బస్ సర్వీసులు గత 15రోజులుగా నిలిచిపోయాయి.దీంతో ప్రయాణీకులు, ప్రజలు, వ్యాపారులు,విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.15రోజులుగా బస్ సర్వీసులు లేక వారు పడరాని పాట్లు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఖమ్మం ఆర్టీసీ డిపో అధికారులు పరిశీలించి తక్షణమే నిలిచిపోయిన ఆర్టీసీ బస్ సర్వీసులను తక్షణమే తిరిగి పునరుద్ధరించాలని, తద్వారా ఇక్కట్లు నివారించాలని ఎంఎస్ఎస్, ప్రయాణీకులు, ప్రజలు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు సోమవారం డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# వాసవి క్లబ్ అధ్యక్షుడిగా రవికిరణ్.. ప్రమాణ స్వీకారం



**ఇల్లందు, జనవరి 27, ప్రభాతవార్త**

వాసవి క్లబ్ 2025వ సంవత్సర అధ్యక్షులుగా బోనగిరి రవికిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య సత్రం నందు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొత్త వెంకటేశ్వర్లు, ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్యలు మాట్లాడారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవా అని కొనియాడారు. సంఘం ద్వారా ప్రతి ఒక్కరికి మంచి చేయాలని అన్నారు. సంఘానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళల ముందు ఉంటామని తెలిపారు.ఆర్యవైశ్యులందరికీ రుణపడి ఉంటా: రవి కిరణ్ ఇంత గొప్ప అవకాశం నాకు కల్పించిన ఇల్లందు ఆర్యవైశ్యులందరికి రుణపడి ఉంటానన్నారు. ఈ ఏడాది ఇల్లందును ఇంటర్నేషనల్ లెవల్లో బెస్ట్ క్లబ్ గా తీర్చిదిద్దుతానన్నారు. కుల, మతాలకు సంబంధం లేకుండా క్లబ్ సేవలను అందరికీ అందేలా చేస్తానన్నారు. అంతకుముందు నూతన కార్యవర్గ సభ్యులతోను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ డిఈ రవికుమార్, హరిహర క్షేత్రం చైర్మన్ సదానందం, వాసవి క్లబ్ పెద్దలు శిథిరాల లింగయ్య, గుంటుపల్లి దివాకర్, శెట్టి వరప్రసాద్, అర్వపల్లి రాధాకృష్ణ, అను బాబు, శిమకుర్తి రాజ మనోహర్, నాగరాజు, జనార్ధన్, రోశయ్య, సతీష్, పుల్లూరు జ్యోతి తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా వై.సి.ఓ.ఎ మహిళాక్లబ్ లో సేవా మరియు మహిళా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి వి.రమ అధ్వర్యంలో బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం, అలాగే డైరెక్టర్ పీపీ మరియు పా సతీమణి శ్రీమతి సునీతా వెంకటేశ్వర రావు, డైరెక్టర్ ఈ అండ్ ఎం సతీమణి శ్రీమతి హరిణి సత్యనారాయణ కొత్తగూడెం సేవా మరియు మహిళా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి మధురవాణి, మణుగూర్ సేవా మరియు మహిళా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి సుమ రామచందర్, జీఎం సెక్యూరిటీ సతీమణి శ్రీమతి రోజా లక్ష్మీనారాయణ గార్లు హాజరై బొమ్మల కొలువులను ప్రారంభి0చారు. ఈ సందర్భముగా సాంప్రదాయబద్దంగా, సందేశాత్మకంగా బొమ్మలకోలువులను ఏర్పాటుచేయటం అబినందనీయమని అంతరించిపోతున్న మన స్నాప్రదాయాన్నిముందు తరానికి తెలియచేసే విధంగా ఉన్నాయని అతిధులు తెలిపారు. అనంతరం మహిళలు వేసిన రంగవల్లులను భద్రాచలం తెప్పోత్సవం సెట్టింగ్ లను పరిశీలించి పూజలు చేసారు. ఈ సందర్భముగా మహిళలు ఆటపాటలతో సందడి చేసారు. గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ

# రజకులపై అగ్రవర్ణ పెత్తందారుల దాడులను ఖండించండి





పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం పాల్వంచ రెవిన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్‌లో పట్టా కలిగి ఉన్నటువంటి చిటికెన మునలయ్య భూమిలో పంటకు నీరు పెట్టేందుకు సోమవారం ఉదయం 9 గంటల సమయంలో చేను వద్దకు వెళ్లిన భూమి యజమాని చిటికెన మునలయ్యపై పాల్వంచకు చెందిన సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, కోటిపల్లి సాయిబాబు ఆయన కుమారులు రమేష్, మహేష్ వారి అనుచరులు 40 మందిని తీసుకువెళ్లి మునలయ్యపై కర్రలతో మూకుమ్మడిగా దాడి చేసి,కిందపడేసి తొక్కి , విచక్షణా రహితంగా కొట్టారు. అడ్డువెళ్లిన కందుకూరి రాము, కృష్ణ తేజ లను కూడా కర్రలతో కొట్టి చంపడానికి ప్రయత్నం చేసినారు. శెట్టిపల్లి వెంకటేశ్వర్లకు చెందిన వ్యవసాయ ట్రాక్టర్ తో పంట మొత్తం తొక్కించి ధ్వంసం చేసినారు. ఈ విషయమై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తీవ్ర గాయాల పాలైన చిటికెన మునలయ్యను పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం తరలించారు. రజక సంఘం ఆధ్వర్యంలో పాల్వంచ గవర్నమెంట్ హాస్పటల్ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ... మునలయ్యపై దాడి చేసిన దుర్మార్గులు సాయంత్రం వరకు అదే పొలంలో హల్చల్ చేస్తూ మోటార్లను పీకి వేసి. అదే పొలంలో మద్యం సేవిస్తూ, జల్సాలు చేస్తున్నా పోలీసులు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా మునలయ్య ఇచ్చిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. మునలయ్య పై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని, దోషులపై చర్య తీసుకోవడంలో పోలీసుల నిర్లక్ష్యం విడనాడాలని, వెంటనే వారిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి తులసీరామ్. సిపిఐ పార్టీ నాయకులు. నిమ్మల రాంబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా, మండల నాయకులు. నంద్యాల వెంకటేశ్వర్లు, యాదగిరి, నాగయ్య ,పోతురాజు, కంచర్ల శ్రీనివాస్ ,సాలికోల శివకుమారి, రోజా రాణి, రామ తులసి, సక్కుబాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కరించండి

## - ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్





కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

1. టేకులపల్లి మండలం ప్రగల్లపాడు గ్రామంలో నివసిస్తున్న భూక్య సుక్య సర్వేనెంబర్ 133/146లో ఉన్న 1.24 కుంటల భూమి తన నాన్నగారైన హీరామల్ పేరు మీద పాస్ బుక్ ఉన్నదని, దానిని తన పేరు మీదకు మార్చుకొనుటకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని చేసిన కావున త్వరితగతిన సమస్యను పరిష్కరించి తన పేరు మీద పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ కు ఎండర్స్ చేశారు.

2. ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజనులు 40 కుటుంబాలు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం మాకు పోడు మీద హక్కు పత్రం కల్పించిందని మేము సంవత్సరానికి ఒక పంట మాత్రమే వేసి ప్రస్తుతం మన జీవనం కొనసాగిస్తున్నామని, మాకు బోర్లు , కరెంటు అనుమతిస్తే మేము మా గ్రామస్తులం అందరం రెండు పంటల వ్యవసాయం చేస్తూ మా పిల్లల చదువులకు మా అప్పులు తీర్చుకొనుటకు ఆర్థికంగా మాపు ఉపయోగపడుతుందని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

3. పాల్వంచ మండలం, నవభారత్ గ్రామం గాంధీనగర్‌కు చెందిన భూపతి ప్రమీల తన కుటుంబ సభ్యులతో కలిసి 5-4-193 నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్నామని ప్రభుత్వ పథకం అయినటువంటి గృహ జ్యోతి పథకమునకు నేను అర్హురాలినిగా భావించి దరఖాస్తు చేసుకోని ఉన్నానని, నా యొక్క కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ ను గృహ జ్యోతి పథకమునకు అర్హురాలు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారి గారికి ఎండార్స్ చేశారు.

4. పాల్వంచ గాంధీనగర్, ఐదో వార్డు కు చెందిన అలవాల భారతమ్మ గత 50 సంవత్సరాలుగా 11-2-223 ఇంటిలో నివసిస్తున్నామని, ఇల్లు కురుస్తున్నందున మా ఇంటిని మరల నిర్మించుకొనుటకు కూల్చివేసి ఇంటి నిర్మాణ అనుమతి కొరకు మున్సిపల్ అధికారులు సంప్రదించగా మున్సిపాలిటీ నుండి అధికారులు వచ్చి ఫోటోలు తీసుకొని వివరాలు కూడా తీసుకోవడం జరిగిందని, అనుమతుల గురించి అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని, దరఖాస్తు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు.

5. ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ అన్నారంకు చెందిన గ్రామ రైతులు ముర్రేడు వాగు నందు పిల్లర్ 20 మోటార్స్ వేసే రైతులు వ్యవసాయం చేస్తున్నామని రాత్రిపూట ఇసుక ట్రాక్టర్ వల్ల నీరు అడుగంటుతున్నాయని, వ్యవసాయం చేయడానికి ముర్రేడువాగులో నీరు ఉండట్లేదు ములకలపల్లి ఎమ్మార్వో గారికి చెప్పిన పట్టించుకోవట్లేదు ఈ రెండు నెలల వరకు ఇసుక ట్రాక్టర్ ను ఆపు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఏ డి మైన్స్ శాఖాధికారికి ఎండార్స్ చేశారు.

# పేపర్ లెస్ కంపెనీగా సింగరేణి

## - అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్ ద్వారానే జరపాలి



రుద్రంపూర్, జనవరి 27 - ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్ ద్వారానే జరపాలని, అందుకు తగిన అవగాహన సదస్సును కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కొత్తగూడెం ఏరియాలోని అన్ని డిపార్ట్మెంట్, మైన్స్, ఓసిల అధిపతులతో యాక్టింగ్ జనరల్ మేనేజర్ బి రవీందర్ సమీక్షించారు. జిఎం(ఐటి) రామ్ కుమార్, పీఎం ఈఆర్పీ హర ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇప్పటివరకు ఉత్తర ప్రత్యుత్తరాలు, సర్క్యులర్లు, నోట్ ఫైల్ అప్రోవాల్స్, కాగితంపై జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ ఫస్ట్ నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఫైల్ శాప్ ద్వారా జరుగుతాయని తద్వారా కాగితం వాడకం పూర్తిగా తగ్గుతుందని, ఫైల్ ఈ పద్ధతిలో భద్రంగా ఉంటూ భవిష్యత్తులో అవసరమైనప్పుడు చూచుటకు వీలుగా ఉంటుందని అన్నారు. యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. సమాచారం శాప్‌లో భద్రంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ జిఎంతో పాటు ఎస్ఓటు జిఎం జీవి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.సూర్యనారాయణరాజు, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీరమేష్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, ఇతర కొత్తగూడెం ఏరియా శాఖల అధిపతులు పాల్గొన్నారు




## రక్తపు రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎన్నడూ చూడని విధంగా కొత్త పద్దతులు వచ్చాయని, కాంగ్రెస్ నాయకులు రక్తపు రాజకీయాలు చేస్తున్నారని అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావులు మాట్లాడుతూ ఆదివారం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తపై జరిపిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గడచిన 10సంవత్సరాల కాలంలో ఇటువంటి సంఘటన ఎన్నడూ జరగలేదని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ముందు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరలా కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసినా, ఎటువంటి దాడికి దిగిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామమూర్తి, చిప్పనపల్లి బజారయ్య, తాళం సూరి, మోటూరి మోహన్, చరణ్, తగరం హరిత తదితరులు పాల్గొన్నారు.

## దూడలపై వీధి కుక్కల దాడి

అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:



దూలడపై వీధికుక్కలు విచక్షణా రహితంగా దాడి చేసిన సంఘటన మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని కోనేటిబజార్‌లో తానికొండ కొండయ్య అనే రైతుకు చెందిన గొడ్ల పాకలోకి వీధికుక్కలు జొరబడి కట్టేసి ఉన్న దూడలపై దాడికి పాల్పడ్డాయి. దూడల కండలను పీక్కుతిన్నాయి. గమనించిన రైతు కుక్కలను కర్రలతో బెదిరించినా లెక్కచేయుండా రైతుపైన తిరగబడ్డాయి. స్థానికులు రావడంతో వీధి కుక్కలు పారిపోయాయి. గుంపులుగా వీధి కుక్కలు రోడ్లపై తిరుగుతుండటంతో పట్టణ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నాయి. రాత్రి సమయాల్లో అయితే ఈ ఇబ్బంది మరింత ఎక్కువగా ఉంది. చిన్నారులు బయటకు వెళ్ళాలంటేనే భయమేస్తుందని కుక్కల బారి నుండి రక్షించాలంటూ స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.

## సుబ్బారావు దేహానికి పూలమాల వేసిన డాక్టర్ మట్ట

సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవా ర్త

సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్ లో నివాసం ఉంటున్న కాంట్రాక్టర్ పోకూరి సుబ్బారావు (70) ఆదివారం హైదరాబాదులో గుండెపోటుతో మరణించిన సంగతి తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబులు సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి సుబ్బారావు పార్థివ దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారు వెంట మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ వాసవి సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు మొరిశెట్టి సాంబశివరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య చల్లగుండ్ల నరసింహారావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# జన్మనిచ్చిన భూమికి ఏదో ఒకటి చేయాలి

**అవకాశాలను విజయాలుగా మార్చుకోవాలి**

కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త.

జన్మనిచ్చిన భూమికి ఏదో ఒక మంచి పని చేయాలని, విద్యార్థులు సంకల్పబలంతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని. ఉన్నత స్థానం పొందటానికి వచ్చిన అవకాశాలను విజయాలుగా మార్చుకుంటే భవిష్యత్తు మారిపోతుందని రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు నయా బజార్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె ఎస్ రామారావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సోమవారం జరిగిన కళాశాల వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని తెలుపుతూ ఇక్కడ ఇంటర్ చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కృషి పట్టుదల అలవర్చుకొని తమ ప్రతిభను విద్యపై దృష్టి సాధిస్తే ఉన్నత స్థానం పొందుతారన్నారు. జీవితంలో నలుగురు అనుకునే విధంగా పేరు సంపాదించుకోవాలని చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రవర్తన ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాన్ని ఆశించి లక్షలాది రూపాయలు విలువ చేసే భూమిని దానంగా ఇవ్వడంతో పాటు దాతల సహకారంతో కళాశాల





నిర్మాణం చేసుకుందన్నారు. ఇంటర్ విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఈ కళాశాల విద్యార్థుల కృషితోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జూనియర్ కళాశాలలకు టాయిలెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం మరువలేనిది అన్నారు. అధ్యాపక బృందం ఉన్నత స్థాయి విద్యను విద్యార్థులకు బోధించే క్రమంలో ఎంసెట్ ఇతర ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.తమ విద్యార్థులకు చక్కని భవిష్యత్తును కల్పించాలని మంచి ఉద్దేశంతో ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో ప్రిన్సిపల్ విజయ కుమారి అధ్యాపకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి మాట్లాడుతూ కళాశాల ఆశయాల కనుగుణంగా నడుచుకుంటూ విద్యార్థులు ఉండాలన్నారు. సంకల్పం క్రమశిక్షణ లక్ష్యాలు విద్యార్థులకు ఆభరణాల లాంటిది అన్నారు. కళాశాల ఉన్నతి కోసం ఖమ్మం కు చెందిన బొమ్మ రాజేశ్వరరావు 20 వేల రూపాయల విలువగల ఫర్నిచర్ ను అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులకు మోలిక సదుపాయాలు కల్పించడం కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కళాశాల నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు విద్యార్థుల భవిష్యత్తు కోరి పెద్దలు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దాతలు ముఖ్య అతిధికి శాలువతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ మొరిశెట్టి శంకర్ నారాయణ నేదునూరి నరేష్ సురేష్ బాబు మంజుల దంపతులు కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పదవులు అధిరోహించాలి

వైరా, జనవరి27,ప్రభాతవార్త:

వైరా మున్సిపాల్ కౌన్సిలర్స్ లయన్స్ వనమా విశ్వేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు, మాదినేని సునీత, కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ సోమవారంతో ఐదు సంవత్సరాలు కౌన్సిలర్‌లుగా పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్నారని వార్డు ప్రజలు నమ్ముకొని గెలిపించిన ప్రజలకు ఎంతో సేవలు అందించారని తమ తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చట్టారని ప్రజలకు సహాయ సహకారాలు అందించి తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. అవినీతి ముద్ర లేకుండా ఐదు సంవత్సరాలుగా కొనసాగారని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కృష్ణమూర్తి ఆకాంక్షించారు. సేవే పరమావధిగా కొనసాగుతున్న లయన్స్ సభ్యులైన వీరిని అభినందించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాదినేని సునీత, ముళ్ళపాటి సీతారాములు, వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఇంతకాలం సహకరించిన వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు ప్రజల అందించిన తోడ్పాడు మరువలేనిదని కౌన్సిలర్లుగా గెలుపులో లయన్స్‌క్లబ్ వైరా కూడా



ముఖ్య పాత్ర వహించిందని క్లబ్ ద్వారా అందించిన సేవా కార్యక్రమాలు కూడా మాకు గెలుపుకు తోడ్పడ్డాయని వారన్నారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడంలోనే ముందుంటామని వారన్నారు. ఈకార్యక్రమంలో దిశా కమిటీ మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఏడునూతల బుచ్చిరామారావు, కొల్లా రాంబాబు, పులి కృష్ణార్జున్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, షేక్ లాల్‌మహ్మద్, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు: కట్టా

వైరా, జనవరి27,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పాలకవర్గం ముగిసిపోవడంతో సోమవారం వైరాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపం నందు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాజీ కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు ఏదునూరి పద్మజ, మాదినేని సునీత, దారెల్లి పవిత్రకుమారి, వనమా విశ్వేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు నూకల అన్నపూర్ణ, అప్పం సురేష్‌లకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ ఐదు



సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రజలకు సేవలు అందించారని మరోసారి ప్రజలకు సేవలు అందించేందుకు మాజీ కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు వచ్చాయని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైన పాలకులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై, మంత్రులు కెటిఆర్ హరీష్‌రావులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మట్టి పోయిందని అంటున్నారని ప్రజలు ప్రతీది గమనిస్తున్నారు అన్నారు. సంవత్సరకాలంలోనే ప్రజా సమస్యలను పరిష్కరించలేక ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్‌ని కెసిఆర్ పాలనను తిడుతూ ప్రజలని మోసం చేస్తున్నారు అన్నారు. ఇప్పటికే ప్రజలు తప్పు చేసినాము, కెసిఆర్ పాలనే బాగుందని అంటున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని, కాంగ్రేస్ ఎమ్మెల్యేలు సైతం కెసిఆర్ పాలనే బాగుందని ప్రజలు చెబుతున్నారని చెప్పిన విషయాన్ని యాది చేసుకోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయాన్ని సాధించడం ఖాయం అని ఆయన చెప్పారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని కెసిఆర్ ఇచ్చిన మాటను నెరవేర్చారని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ హామీలను అమలు చేయలేక బిఆర్ఎస్ పార్టీపై నిందలు మోపుతున్నారని అందులో నిజమేమిటో ప్రజలకు తెలుసు అని అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపాల్ శాఖమంత్రిగా అప్పట్లో ఉన్న కెటిఆర్ రూ.30కోట్ల నిధులు కేటాయించారని, ఆ రూ.30కోట్ల నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎవరో ఏదో తిడితేనోమాటలంటేనే భయపడే నాయకుడు కాదు కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, కొత్తా వెంకటేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మోటపోతుల సురేష్, మాదినేని ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, షేక్ లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, ఏదునూరి శ్రీనివాసరావు, నూకల ప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కఉమార్, గుజ్జర్లపూడి దేవరాజ్, తోటకూర వీరబాబు, వజినేపల్లి చక్రవర్తి, చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, నూకల వాసు, నూకల ప్రసాద్, రంగా సత్యనారాయణ, విలాసాగరం నరేష్, మడిపల్లి కృష్ణ, నల్లగొండ నాని, మాదినేని లక్ష్మణ్, నల్లమోతు లక్ష్మీనారాయణ, కొల్లా రాంబాబు, రేచర్ల సైదులు, బత్తుల లింగారావు, ఏలూరు నర్సింహారావు, యంద్రాతి గోపాలరావు, సింగవరపు నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రైతుల ఖాతాల్లో భరోసా పైకం జ మ

కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భాగంగా రైతు భరోసా కి సంబంధించి సోమవారం రైతుల ఖాతాల్లో పైకం సమయ్యాయి. సింగరేణి మండలం లో పైలట్ గ్రామంగా గుర్తించిన కొత్త తండా గ్రామంలో గణతంత్ర దినోత్సవం రోజున గుర్తించిన 91 మంది రైతులకు 12 లక్షల 77, వేల 400 రూపాయలు జమైనట్టు పలువురు రైతులు తెలిపారు కొత్త తండా గ్రామానికి చెందిన ధారావత వినోద్ మాట్లాడుతూ తన బ్యాంకు ఖాతాలో 21975 రూపాయలు జమైనట్టు చెప్పారు.గిబి: రైతుల ఖాతాల్లో ఖిరైతు భరోసాఖి డబ్బులు జమ అవుతున్నాయి. . ఒక్కొక్కరి రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6,000 నగదు జమ చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా హెచ్ఎం రాములు



కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త

సింగరేణి మండలం లావుడియా తండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లోతు రాములకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును సాధించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ టీచర్ అవార్డు తీసుకున్నారు. ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వివిధ అభివృద్ధి చేపట్టిన కారణంగా బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. పిల్లలకు సులభమైన రీతిలో అర్థమయ్యే విధంగా ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవేశపెట్టిన ఉద్దీపకము ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులలో పిల్లలకు శిక్షణ ఇవ్వడంలో హెచ్ఎం విశేషంగా కృషి చేశారు ప్రధానంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తుల సహకారంతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేయించారు ప్రధానంగా పిల్లలు త్రాగేందుకు ఆరో ప్లాంట్ ద్వారా సురక్షితమైన నీరు, విద్యుత్ సౌకర్యం పిల్లలకు టాయిలెట్ సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించారు. అధికారులు ఇచ్చిన సమయంలోనే పాఠశాలకు కావలసిన మోలిక సదుపాయాలు హెచ్ఎం పర్యవేక్షణలోనే పూర్తి చేశారు. ఉపాధ్యాయుని పనితీరు అధికారుల సంతృప్తి చెందడంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. బెస్ట్ టీచర్ అవార్డు పొందిన కే రాములను పేరెంట్స్ కమిటీ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

---

## తాగు నీటి సమస్యకు పరిష్కారం



తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త


మండల కేంద్రమైన తల్లాడలోని ఫారెస్ట్ ఆఫీస్ ఏరియా నందు ప్రతి రోజు గ్రామపంచాయితీకి సంబంధించిన డైరెక్ట్ పంపింగ్ చేసే మోటార్ పాడవటం వలన నీటి సరఫరా ఆగిపోయిందని, అలాగే మిషన్ భగీరథ నీరు సరఫరా చేయలేకపోయామని తల్లాడ గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికై సోమవారం మిషన్ భగీరథ పైప్‌లైన్లు లీకేజిలు వేసి గ్రామపంచాయితీకి సంబంధించిన మోటార్లు ద్వారా 350 లీటర్ల తల్లాడ ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. మెరక ప్రాంతాల్లో మరో ప్రత్యామ్నాయంగా గ్రామపంచాయితీ ట్యాంకర్ ద్వారా కూడా నీరు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే ప్రజలకు తాగునీటికి శాశ్వత పరిష్కారానికి కృషిచేస్తున్నామని, అందుకే ఎగువ ప్రాంతాల్లో కొంచెంది ఇబ్బంది ఉందని, వాటిని పూర్తి స్థాయిలో పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యలో ఏమైనా ఇబ్బందులుంటే గ్రామపంచాయితీ కార్యాలయంలో సమాచారం అందించాలని కృష్ణారావు కోరారు.

## మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా చేసాం

### కేటీఆర్, సండ్ర ల కృషి ఫలితమే : తాజా మాజీ చైర్మన్ మహేష్

సత్తుపల్లిజనవరి 27 ప్రభాతవార్త





సత్తుపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోని మిగతా మున్సిపాలిటీలతో పోలిస్తే అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దానని తన ఐదేళ్ల పదవీకాలం సంతృప్తినిచ్చిందని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం సోమవారంతో ముగియటంతో ప్రభాత వార్తతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో తన ఐదేళ్ల పదవీకాలంలో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో దాదాపు 300 కోట్ల రూపాయల నిధులతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అగ్ర గ్రామీ గా నిలిపమన్నారు. తన ఐదేళ్ల కాలంలో చేసిన పనులలో శాశ్వతంగా గుర్తుండే విధంగా నూతనంగా మున్సిపల్ భవనాన్ని, కార్యాలయ ఆవరణలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా, నాలుగు సింహాల బొమ్మ, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహము, అంబేద్కర్ సర్కిల్ ను, వివేకానంద సెంటర్ భవనం, దోబీ ఘాట్, తదితరశాశ్వత పథకాలను తోటి కౌన్సిలర్స్ పట్టణ ప్రజల సహాయ సహకారాలతో నిర్మాణాలు చేపట్ట జరిగిందని వీటిని నిర్మాణాలు పట్ల తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని మహేష్ అన్నారు.

## కేటీఆర్,సండ్ర, లకు రుణపడి ఉంటా :

సామాన్యుడైన నన్ను సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి కి అవకాశం ఇచ్చి పట్టణాన్ని అభివృద్ధి లో అగ్రగామిగా నిలిపేందుకు దాదాపు 300 కోట్ల రూపాయలు నిధులు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలా సహాయ సహకారాలతో మంజూరు చేయించి అభివృద్ధికి సహాయపడిన కేటీఆర్ కు మరియు సండ్ర వెంకట వీరయ్య ల కు రుణపడి ఉంటాను అని ఈ సందర్భంగా మహేష్ అన్నారు. పట్టణంలో 23 వార్డులలో ప్రజలు కోరిక మేరకు కౌన్సిలర్స్ సహకారంతో సిసి రోడ్లు సైడ్ డ్రైన్స్ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, వీటితోపాటు పట్టణ ప్రజలకి త్రాగునీరు పారిశుద్ధ్య విద్యుత్తు లాంటి సదుపాయాలు కల్పనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయటం జరిగిందని మహేష్ అన్నారు. ఐదేళ్ల పాలనలో నాకు సహకరించిన పాలకవర్గ సభ్యులకు కో ఆప్షన్ మెంబర్లకు మున్సిపాలిటీ సిబ్బందికి ప్రజలకు మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా పెనుబల్లి తహశీల్దార్ ప్రతాప్



పెనుబల్లి, జనవరి 27, ప్రభాతవార్త

ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ఉద్యోగిగా పెనుబల్లి తహశీల్దార్ ప్రతాప్ ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవంగా సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఖమ్మంలో అవార్డు అందుకున్నారు. 2023వ సంవత్సరం, సెప్టెంబర్ 22వ తేదీన పెనుబల్లి మండల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్ విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ శాఖ పరిధిలోని పనులను ప్రజలకు అవినీతికి తావులేకుండా పనులు చేసి, నీతి పరుడు అని పేరొందారు. ముఖ్యంగా రైతులకు భూమి విషయంలో రిజిస్ట్రేషన్లు, విద్యార్థులకు సంబంధించిన కుల, ఆదాయ, నివాస నిరుద్యోగులకు సంబంధించిన ధృవపత్రాలు ఎటువంటి జాప్యం లేకుండా అందించారు. తోటి ఉద్యోగులను సమన్వయపరచి కార్యాలయంలో ప్రజలకు సంబంధించి ఆటంకం లేకుండా ఉద్యోగులకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉద్యోగుల నుండి ప్రతాప్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



పెనుబల్లి, జనవరి 27, ప్రభాతవార్త

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పేషెంట్స్‌కి అందిస్తున్న చికిత్స, సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్యులతో చర్చించి వైద్యసేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు. నూతన వాటర్ ట్యాంక్, వాటర్ పైప్‌లు ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఓ అన్నపూర్ణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ అనిత, డాక్టర్ బిఎన్.రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ స్రవంతి, డాక్టర్ విజ్ఞ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావుకు నివాళులు



తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు, జగన్నాధపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎనిక కృష్ణారావు దశదిన కర్మలో నాయకులు పాల్గొని కృష్ణారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్, మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, తల్లాడ సొసైటీ డైరెక్టర్ ఎనిక అనంతరాములు, దీవెల బాబు, ఆలిబాబా, కేతినేని చలమయ్య, డాక్టర్ రామకృష్ణ, మస్తాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మధ్యాహ్న భోజనంకు మెనూ ఛార్జిలు పెంచాలి



కల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికులు సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు తరలివెళ్ళారు. మార్కెట్‌లో ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జి ఒక్కో విద్యార్థికి రూ. 25 చెల్లించాలని, ప్రభుత్వమే కోడిగుడ్డు సరఫరా చేయాలని, లేనిచో కోడిగుడ్లు బంద్ చేస్తామని, మెనూ ఛార్జీలు పెంచనందున ఒక కూర వారానికి, రెండు కోడి గుడ్లు మాత్రమే అందిస్తామని, వంట కార్మికులను తొలగించకుండా జీవో జారీచేయాలని ప్రభుత్వం ఎన్నికల హామీ పదివేలు ఇస్తానన్న హామీను అమలుపరచాలని, వంట సమయంలో జరుగుతున్న ప్రమాదానికి ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని, గత తొమ్మిది నెలలుగా 9, 10 తరగతులకు చెల్లించాల్సిన పెండింగ్ కోడిగుడ్డు బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ కల్లూరు నుంచి ఖమ్మంకు సోమవారం తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మధ్యాహ్న భోజన నాయకులు సత్యవతి, అప్పమ్మ, శారద, తిరుపతమ్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, సుశీల, మార్తమ్మ, మేరమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో కుటుంబాల్లో పండుగ జాతర



కల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త

కల్లూరు మండలం తూర్పు లోకవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు ప్రారంభించి లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంఎసి చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్, ఎంపిడిఓ, ఏపిఎం, ఎఎ, ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 30న రాజశ్యామల యాగం ప్రారంభం

సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవా ర్త

పట్టణంలోని పెద్ద వంతెన సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సన్నిధిలో ఈనెల 30 నుండిరాజశ్యామల యాగం ప్రారంభించనున్నట్లు దేవాలయ వ్యవస్థాపకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి తెలిపారు. ప్రతిరోజు అమ్మవారికి విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం మహా సంకల్పం అంకుర్ అర్పణ దీక్ష ధారణ యాగశాల ప్రవేశం కలస స్థాపన రాజ్యశ్యామల హోమం కుంకుమార్చన వాటితో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. యాగ ప్రతిష్ట మహోత్సవంలోపెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగాసుబ్రహ్మణ్యం శాస్త్రి కోరుతున్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

## అపోహలు అవసరం లేదు.. దళారులను ఆశ్రయించవద్దు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి

కూసుమంచి, జనవరి 27 (ప్రభాతవార్త)

నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపైనే గ్రామసభలలో జనం కొంత అసహనానికి గురై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని, ఇదంతా సర్వే తప్పుగా జరిగిందని, రాజకీయనాయకుల ప్రమేయం ఉందని మండలవ్యాప్తంగా ప్రజలు ఆందోళనకు గురైనారన్నారు. అసలు జరిగింది అదికాదని, యాప్‌ద్వారా చేసిన సర్వేలో గుడిసె, రేకులు, పెంకు ఇండ్లలో నివసించేవారి పేరు మాత్రమే ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో వచ్చాయని, కిరాయి ఇండ్లలో ఉండే వారిపేర్లు ఎందుకు రాలేదంటే వారు డాబాల వద్ద ఫోటో దిగడంతో వారి పేర్లు మొత్తం రెంటెండ్ (కిరాయి) జాబితాలో ఉన్నాయని, వాటిని కూడా పరిగణలోకి తీసుకుని సొంత ఇంటి స్థలం ఉండి, కిరాయికి ఉండే వారి జాబితాలో వారందరి పేర్లు వచ్చాయని తెలిపారు. అయితే కొంతమంది పేర్లు రేకుల షెడ్డు, గుడిసెలలో ఉండేవారివి కూడా రాలేదని, అవి ఎందుకు రాలేదంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిపేరున నాలుగు చక్రాల (ఫోర్‌వీలర్) వాహనం ఉన్నవారివి మాత్రమే మిస్ అయ్యాయని, అలా ఏదో ఒక కారణంతోనే అవి ఆగాయని వివరించారు. ఇప్పటికికూడా ముందుగా పేదలలో నిరుపేదలు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరిమహిళలకు, కిరాయి ఇండ్లలో నివసించేవారికి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పుడు విడుదలైన జాబితాలలో కూడా



ఇంకా ఫిల్టర్ చేసి పైన తెలిపిన క్యాటగిరీల వారికి మాత్రం మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో మండలవ్యాప్తంగా మొత్తం 16325 మంది దరఖాస్తులు ఇండ్లకొరకు చేసుకోగా, మొదటి విడత జాబితాలో 3333మందితో విడుదలకాగా, రెండవ జాబితా 938మందితో వచ్చిందని, మూడవ లిస్టు కూడా ఉన్నతాధికారుల సూచనమేరకు పరిశీలించి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. మండలప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హత ఉంటే ప్రతిఒక్కరికీ సంక్షేమఫలాలు అందుతాయని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

# నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కఠినచర్యలు

కూసుమంచి, (ప్రభాతవార్త) :

వాహనదారులు తమ వాహనాలకు నంబర్‌ప్లేట్ లేకుండా నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న 25మందిని స్టేషన్‌కు తరలించి, వాహనాలను సీజ్ చేయడం



జరిగిందని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలవల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరవుతారని ప్రశ్నించారు. అసలు ఆ వాహన యజమాని ఎవరనేది కూడా తెలియని పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఏ వాహనదారుడు కూడా మైనర్లకు వాహనం ఇస్తే చట్టపరంగా అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రమాదాలు జరగకముందే ప్రజలంతా అప్రమత్తం కావాలని కోరారు. వాహనానికి ఎల్లవేళలా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. వాహనదారులు పోలీస్ సూచనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు.

## శివరామయ్య శాస్త్రి మృతి పట్ల పలువురి నివాళి



కూసుమంచి, జనవరి 27 ( ప్రభాతవార్త ) :

దేవులపల్లి శివరామయ్య శాస్త్రి అకాల మరణం ఎంతో కలచివేసిందని పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ అన్నారు. శివరామయ్య శాస్త్రి ఆదివారం అకాల మరణం పొందగా విషయం తెలుసుకున్న విజయమ్మ, కందాల పెద్ద కుమార్తె దీపిక కూసుమంచి మండల కేంద్రంలోని వారి స్వగృహంలో ఉంచిన శివరామయ్య శాస్త్రి పార్థివ దేహానికి సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరామయ్య శాస్త్రి సేవలు



మండల వ్యాప్తంగా ఎంతో వందంది వినియోగించుకు న్నారని తెలిపారు. కూసుమంచి ఈ పరిసర గ్రామాల ప్రజలందరి నోట పెద్దయ్య గారుగా ప్రశంస పొందారన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుమారులైన దేవులపల్లి శేషగిరిరావు, రమణ ను పరామర్శించి వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,నెలకొండపల్లి అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,ఉమేష్, వద్యా బాలకృష్ణ, అలివేలమ్మ,నూకల మల్లయ్య,గోపే రాము, తంగెళ్ళ బుచ్చిబాబు,కల్ల నాగేశ్వరావు,కొండపల్లి సతీష్, అర్వపల్లి ఉపేందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కాల్వలోకి దూసుకెళ్లిన బైక్: వ్యక్తి మృతి

వైరా, జనవరి27,(ప్రభాతవార్త):



వైరా మండలం గొండ్రపాలెం సమీపంలో సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బైక్ అదుపుతప్పి పంట కాల్వలకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఏపిలోని ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిజమైన అర్హులైన లబ్దిదారులకు అందించాలి...

కామేపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):

సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని,వాటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్సీ రాకేష్ సోమవారం డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... నిజమైనటువంటి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా సమగ్రమైనటువంటి సర్వే చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలు వెల్లడించడంలో కానీ, రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు వెల్లడించడంలో ప్రభుత్వం నిజమైనటువంటి లబ్దిదారులను విస్మరించిందన్నారు.కేవలం కొద్దిమంది పేర్లను మాత్రమే ప్రకటించి వారికి అందిస్తామని చెప్పడం సరైనటువంటిది కాదన్నారు.పథకాలను అధికారి పార్టీ నాయకులు, కార్యకర్తల తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని, నిజమైన లబ్దిదారులకు పథకాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులను ఈ ప్రభుత్వం పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిందిపోయి వారు చేసినటువంటి దుస్థితి నెలకొందన్నారు.తక్షణమే నిజమైనటువంటి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయభరోసా, రైతు భరోసా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ నేత సామినేని వాసుకు పితృవియోగం

నేలకొండపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):



బుద్దారం గ్రామంకు చెందిన మండల బిఆర్ఎస్ నాయకుడు సామినేని వాసు పితృవియోగంకు గురైనారు. సామినేని వాసు తండ్రిగారైన సామినేని వెంకయ్య (70) సోమవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వారి నివాసానికి వెళ్ళి మృతుడు సామినేని వెంకయ్య మృతదేహం పై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపంను, సానుభూతిని తెలిపారు. మృతుడు సామినేని వెంకయ్య మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు సంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అంబటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## శ్రీగంగమ్మతల్లి దేవాలయం అధ్యక్షుడుగా రవి



నేలకొండపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి లోని గంగమ్మతల్లి దేవాలయం నూతన కమిటీ అధ్యక్షుడుగా మన్నె రవి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం నేలకొండపల్లి లోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణ నందు స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో గల శ్రీగంగమ్మతల్లి దేవాలయం నూతన పాలకవర్గం కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ఉపాధ్యక్షుడుగా కూరాకుల ఉపేందర్, కోశాధికారిగా మొగరపు రోశయ్య, కమిటీ సభ్యులుగా తెల్లమేకల శేషుబాబు, దోతి చంద్రం, చిలకల ఉపేందర్ , దిద్దు రాములు, రేపాకుల కుమార్‌యాదవ్, మెట్టెల సంపత్, చిన్నబోయిన మల్లయ్య ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యాదవ సంఘం నాయకులు మన్నె కృష్ణారావు, గొలుసు రవి, కూరాకుల నాగేశ్వరరావు, మెట్టెల నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులను సంక్షేమం కోసం వెచ్చించాలి

నేలకొండపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):

భవన నిర్మాణ రంగం కార్మికులు కొట్లాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం వెచ్చించాలని సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి నందు ఎన్‌జిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ ముగింపు సమావేశం ఆట్రస్టు కార్యదర్శి కేవి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముదాంశ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వారి కుటుంబాలకు వృత్తి నైపుణ్యం శిక్షణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా అందించాలని ఆయన చెప్పారు. మహిళలు ఆర్థికంగా నిలబడటానికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. కార్మికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కమిటీ సభ్యులు చెరువు నర్సింహారావు, షేక్ జమాల్‌పాషా, దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, పాలడుగు పూర్ణచం ద్రప్రసాదు, కొంగర నారాయణరావు, షేక్.అబ్దుల్లా, మంకెనపల్లి నరసింహారావు, సామాల మల్లి ఖార్జునరావు, మహిళా కుట్టు శిక్షణ ట్రైనర్ గుగులోత్ స్వరూప, నాగమణి, పార్వతి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

## రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి

## ఖమ్మం లోని 15వ డివిజన్ లో రూ॥.45 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం కార్పొరేషన్ జనవరి 27 ప్రభాత వార్త

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, తుమ్మల ఖమ్మం నగరంలోని అల్లిపురం 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్ అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. జుజు పాలెం రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి అన్నారు. ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చఅర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నా ర. తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ॥ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదా బాబు, సంక్రాంతి, ప్రసాద్, చేతుల నాగేశ్వరరావు ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ





ఖమ్మం, జనవరి 27, ప్రభాత వార్త :

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మోనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

## ఐటిడిఏపి ఓ బీ.రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త :

గిరిజన దర్బార్లో ప్రజల సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలించి పరిష్కరిస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజన దర్బార్లో వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకున్న గిరిజనుల దరఖాస్తులను యూనిట్ అధికారులు సంబంధిత రిపోర్టును గ్రామాల వారీగా ఐటీడీఏ కార్యాలయంలో అందజేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్లైన్లో పొందుపరచి, అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏపీ ఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి మనిధర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణ రావు, మేనేజర్ ఆదినారాయణ, జెడియం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగ నాయక్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనసూర్య మరియు మమత, స్వాతి, జోగారావు పాల్గొన్నారు.